www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 230 శుక్రవారం, మే 15, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# నీట్-యూజీ2026 రద్దు...
# మోడీ సర్కార్ ఫెయిల్


- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్,మే 14 :** నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల మిగతా2లో...

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

- ఎట్టకేలకు ప్రకటించిన కాంగ్రెస్ ● 10 రోజుల ఉత్కంఠకు తెర
- 18న ప్రమాణ స్వీకారం ● వేణుగోపాల్ వర్గం అసంతృప్తి



**న్యూఢిల్లీ,మే 14 :**కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రకటించింది. దీంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠ, ఊహాగానాలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సతీశన్ ఎంపికను ఏఐసీసీ కేరళ ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, రాష్ట్రం కోసం పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సతీశన్ ఈ నెల 18న మిగతా2లో...

## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీాల్లో వర్షాలు

- 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం



**విశాఖపట్నం,మే 14 :** నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. మిగతా2లో...

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో
# సర్ ప్రక్రియ

- జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన




2లో

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

- రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం ● జొన్న, మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొంటోంది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం,మే 14 :**స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేంద్రప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన మిగతా2లో...



## చివరిగింజ వరకు
# కొంటాం

- మంత్రి ఉత్తమ్ హామీ ● పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

**ఖమ్మం,మే 14 :**రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, మిగతా2లో...

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా
# హైకమిషన్ భేటీ

- కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు




**హైదరాబాద్,మే 14 :**మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం మిగతా2లో...



## బండి భగీరథ్ బెయిల్
# పిటిషన్ విచారణ

- వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు
- బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

**హైదరాబాద్,మే 14 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై హైదరాబాద్?లోని పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్?పై విచారణ జరగగా.. భగీరథ్ తరుపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్?పై శుక్రవారం (మే 15) విచారణ మిగతా2లో...


## ఇంటర్ విద్యా విధానంలో
# మార్పులు

- ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్ పరీక్షలు
- మార్పులకు సిద్ధం అవుతున్న బోర్డు




**హైదరాబాద్,మే 14 :** ఇంటర్ విద్యా విధా నంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పు లు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసు కోనున్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. మిగతా2లో...

## తాగునీటి పంపకాలపై
# కెఆర్ఎంబి ఉత్తర్వులు



**హైదరాబాద్,మే 14 :**రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో తాగునీటి పంపకాలపై కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఉత్త ర్వులు జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగు నీటి అవసరాలపై సమాలోచనలు చేసిన కెఆర్ఎంబి త్రిసభ్య కమిటీ ప్రస్తుత జలాశయాల్లో ఉన్న నిల్వలను, రెండు రాష్ట్రాల అవసరాలు, ఇప్పటికే జరిగిన వినియోగం మిగతా2లో...

## నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రు లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులుగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ఫైనల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అదేవిధంగా యాక్టివిటీలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ప్రాధాన్యం పెంచే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఇంటర్ పరీక్షలు 100 మార్కులకు నిర్వహించగా, ఇకపై వాటిని 80 మార్కులకు నిర్వహించనున్నట్లు సమాచారం. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి భాషా విభాగాల్లో 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనుంది. ఇందులో ప్రాజెక్టులు సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్‌రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ఫైనల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది. ఈ సంస్కరణలు జాతీయ విద్యా విధానం(ఔఇఖ)కు అనుగుణంగా తీసుకువస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటర్ విద్యా విధానంలో వస్తున్న ఈ మార్పులు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పెరిగిన సాగు వ్యయాలకు ఎంఎస్‌పి సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి ఎంఎస్‌పిని కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న పైనా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మద్దతు ధరలు కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ఖాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. పత్తి, వేరుశనగ, సోయాబీన్ ఓఃూఖలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలభై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు. మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్యపోయారని తెలిపారు. లక్షలాది రైతుల తలరాత మారేలా పామాయిల్ సాగు విస్తరణ చేసే అవకాశం భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. ఎన్ని పదవులు చేశామని కాదని.. ముందు తరాలకు మేలు చేసేలా తన రాజకీయ ప్రస్థానం ఉంటుందని ఉద్ఘాటించారు. మంత్రిగా నలభై ఏళ్ల ప్రస్థానంలో భద్రాద్రి శ్రీ రాముడు దయవల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని చెప్పుకొచ్చారు.

## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండ మాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకా శం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగా ళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువా రం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్ లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.



## డైవర్షన్ రాజకీయం షురూ.. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు..!

**హైదరాబాద్,మే 14 :**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ అరెస్ట్‌కు డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసింది. బండి భగీరథ్‌పై 'పోక్సో' కేసు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ సర్కార్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు పంపింది. పస లేని ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి కోర్టు సమన్లు ఇచ్చింది. జూలై 31న విచారణకు హాజరవ్వాలని స్పష్టం చేసింది.

## ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

### - అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,మే 14 :**2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు.

2026-27 ఆర్థిక సంవత్స రానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు.

గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయీ సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

## కేరళ సీఎంగా వీడీ సతీశన్..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల పోటీపడ్డారు. ఈ సందర్భంగా సతీశన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించడంలో ఏఐసీసీ యత్నాలను సమన్వయం చేసి పార్టీ కార్యకలాపాలన్నింటికీ మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రచార కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రమేశ్ చెన్నితలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయంలో పోషించిన పాత్రను ప్రస్తుతిస్తూ ఆయన నా నాయకుడు కూడా అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని సాధించడంలో సహాయపడిన లక్షలాదిమంది పార్టీ కార్యకర్తలకు, యూడీఎఫ్ సంకీర్ణ భాగస్వాములకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నాయకుడిని సీఎంగా ప్రకటించకపోవడంపై కేసీ వేణుగోపాల్ వర్గీయులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాదాపు 40 నిమిషాలపాటు సమావేశమైన మరుసటి రోజు కేరళ ముఖ్యమంత్రి ప్రకటన వెలువడింది. పార్టీ అధిష్టాన వర్గం చర్చలు పూర్తి చేసినట్లు బుధవారం కాంగ్రెస్ ప్రకటించింది. మే 4న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 140 స్థానాలకు గాను 102 స్థానాలను కైవసం చేసుకున్నప్పటి నుంచి కేరళ తదుపరి ముఖ్యమంత్రిపై నిర్ణయం పెండింగ్‌లో ఉంది. పార్టీ పరిశీలకులు మాకెన్, వాస్నిక్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలసి వారి అభిప్రాయాలను సేకరించిన తర్వాత కూడా రోజుల తరబడి అనిశ్చితి కొనసాగడంతో పార్టీ కేంద్ర నాయకత్వం విస్తృత సంప్రదింపులు జరిపింది. పార్టీ నాయకత్వం ఆ పదవికి పోటీపడుతున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులతోపాటు కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌తో కూడా చర్చలు జరిపింది. సతీశన్, వేణుగోపాల్, చెన్నితలకు మద్దతు ఇచ్చే వర్గాల మధ్య అంతర్గత పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ విజయం మరుగున పడింది. ముఖ్యమంత్రి పేరును ప్రకటించడంలో జరుగుతున్న జాప్యం పార్టీ కార్యకర్తలతోపాటు సంకీర్ణ భాగస్వామ్య పక్షాలలో కూడా ఆందోళన రేకెత్తించింది.

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,మే 14 :** దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా- నగర్ హవేలీ-దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.

## తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులను ఖరారు చేసింది. మిగిలిన వేసవి కాలానికి సంబంధించి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగునీటి విడుదలపై ప్రధానంగా చర్చించింది. తాజాగా నీటి కేటాయింపులపై కృష్ణా యాజమాన్య బోర్డు తెలుగు రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు 15వ తేదీ వరకు కేటాయింపులు జరపాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. మొత్తం కేటాయింపులు 31 టిఎంసీలు కాగా, తెలంగాణకు నాగార్జునసాగర్ నుంచి 16 టిఎంసీలు, శ్రీశైలం నుంచి 4.5 టిఎంసీలు కలిపి మొత్తం 21 టిఎంసీలు, ఎపికి సాగర్ నుంచి 10 టిఎంసీల నీటిని విడుదల చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ప్రస్తుతం వేసవి తీవ్రతను పరిగణలోకి తీసుకున్న బోర్డు ఈ నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడాలని, సాగునీటికి మళ్లించకూడదని కెఆర్ఎంబి సూచించింది. శ్రీశైలం రిజర్వాయర్‌లో 810 అడుగుల వరకు అందుబాటులో ఉన్న నీటిని తెలంగాణ వాడుకోవచ్చని కెఆర్ఎంబి పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాల కోసం ఈ నీటిని కేటాయించాలని కెఆర్ఎంబిని గతంలో కోరింది.

## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్?పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది. నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్‌పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## చివరిగింజ వరకు కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.



# రైతులందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై చల్ల రాజు**





**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి మే 14(పీపుల్స్ న్యూస్ ):** మండలంలోని రైతులు అందరూ వారి యొక్క వారి పొలాలను కోసి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లలో ఎండబెట్టడం జరుగుతుంది ఈ క్రమంలో గత వారం రోజుల నుండి వాతావరణంలోని మార్పులు సంభవించి రైతులకి భయభ్రాంతులను కలిగిస్తున్నాయి కాబట్టి రైతులందరూ అప్రమత్తంగా ఉండవలెను వారి యొక్క వరి ధాన్యానికి సరిపడా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోగలరు అదేవిధంగా తేమశాతం చూసుకొని వెంబటే మిల్లులోకి తరలించవలెను ఈ క్రమంలో దళారులను నమ్మి మీ యొక్క వరి ధాన్యాన్ని అప్పగించకూడదు నమ్మకమైన ఐకెపి సెంటర్లు గానీ పిఎసిఎస్ సెంటర్లు గానీ వారి ధాన్యాన్ని అప్పగించగలరు ఈ క్రమంలో లారీల కొరత ఉందని మా నోటీసులోకి రావడం వల్ల ములుగు జిల్లా లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ తో మాట్లాడటం జరిగింది వెంకటాపూర్ మండలంలో అత్యధిక మంది రైతులు ఉన్నందున పంట దిగుబడి కూడా అదే విధంగా తీయడం జరిగింది . కావున రైతులకు ఇబ్బంది జరగకుండా అన్ని మండలాలతో పోలిస్తే ఈ మండలానికి ఎక్కువ సంఖ్యలో లారీలను కేటాయించవలసిందిగా కోరడం జరిగింది అసోసియేషన్ ప్రెసిడెంట్ కూడా మన యొక్క రిక్వెస్ట్ మేరకు సానుకూలంగా స్పందించడం జరిగింది . కాబట్టి రైతు సోదరులందరూ కూడా ఇట్టి విషయాలను గమనించి మీరు ఎంతో శ్రమించి పండించినటువంటి వంటని నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వెంకటాపూర్ పోలీసు వారి విజ్ఞప్తి

# బయ్యక్కపేట ప్యాక్స్ సెంటర్‌లో ప్రశాంతంగా వరి బస్తాల లోడింగ్

**.నార్లపుర్ ఎస్ఐ అచ్చ కమాలకర్.**



**ములుగు జిల్లా ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం బయ్యక్కపేట ప్యాక్స్ సెంటర్ వద్ద వరి బస్తాల లోడింగ్ పనులు ఎస్.ఐ. నర్లాపూర్ పర్యవేక్షణలో ప్రశాంతంగా సాగాయి. రైతులు లారీలు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని లారీ యూనియన్ వారితో చర్చించారు. ఒక లారీని వెంటనే పిలిపించి లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ప్రతి రోజు ఒక లారీ వచ్చే విధంగా ఏర్పాట్లు చేసి రైతులకు భరోసా కల్పించారు. లోడింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది నిఘా ఉంచారు. రైతులు, కార్మికులు, యూనియన్ సభ్యుల మధ్య సమన్వయం కుదిరేలా చొరవ తీసుకున్నారు. సెంటర్ వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేలా చర్యలు చేపట్టారు. ఎస్.ఐ. సత్వర స్పందనపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.విధినిర్వహణలో ఆయన చూపిన చొరవ అందరికీ ఆదర్శంగా నిలి

# గౌతమ్‌నగర్ ఓటర్ల సమస్యపై జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**-- ఎస్ఐఆర్ జాబితాలో 16 బూత్‌లు లేకపోవడంతో వేలాది ఓటర్లకు అన్యాయం**



**బాలానగర్ మే15 ( పీపుల్స్ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్ వాసులు గౌతమ్‌నగర్ మరియు పైప్‌లైన్ రోడ్డు ప్రాంత ప్రజలకు సంబంధించిన ఓటు హక్కు సమస్యపై ఈరోజు కీలక పరిణామం చోటుచేసుకుంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరపు ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకోవడంతో, బూత్ నెంబర్లు 351 నుండి 366 వరకు ఉన్న మొత్తం 16 పోలింగ్ బూత్‌లు జాబితాలో కనిపించకపోవడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. దీంతో ప్రస్తుతం గౌతమ్‌నగర్‌లో నివసిస్తూ గత రెండు దశాబ్దాలుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వేలాది మంది ప్రజల పేర్లు ఓటరు జాబితా నుండి తొలగింపునకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ అన్యాయంపై కాలనీవాసులు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ “గౌతమ్‌నగర్ కాలనీ ఏర్పడినప్పటి నుంచి ప్రజలు ఇక్కడే స్థిర నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్లుగా నిరంతరంగా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారి పేర్లను 2002 జాబితా పేరుతో తొలగించడం పూర్తిగా అన్యాయం. ఓటు హక్కు కోల్పోతామన్న భయంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ 16 బూత్‌లను పునరుద్ధరించి ప్రజలకు న్యాయం చేయాలి” అని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని, అధికారులు మానవీయ దృక్పథంతో వ్యవహరించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్, సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీతో గౌతమ్‌నగర్ ప్రజలు కొంత ఊరట పొందారు. ఈ కార్యక్రమంలో కంచి బిక్షపతి, అడ్వకేట్ మసూద్, సలావుద్దీన్, జహంగీర్, నషూ ఖాన్, కైసర్, రెహ్మాన్, జావేద్, జాఫర్, డేవిడ్, సురేందర్ తదితర గౌతమ్‌నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# గౌడ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్**
**జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్.**
**ఇంచర్ల సర్పంచ్ ముసిని పల్లి కుమార్ గౌడ్**
**కల్లు గీత కార్మిక సంఘం గౌడ ఉద్యోగుల ఐక్య వేదిక**
**జిల్లాకమిటీ ల ఆధ్వర్యంలో**
**టెన్త్ ఇంటర్ మెరిట్ విద్యార్థులకు ఆత్మీయ సన్మానం**







**ములుగు జిల్లా ప్రతినిధి మే 13 (పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ హాలులో జిల్లా వ్యాప్తంగా టెన్త్ ఇంటర్లో మెరిట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ లు ముఖ్య అతిధిగా హాజరు అయి మాట్లాడుతూ గౌడ విద్యార్థులు ఇష్టపడి చదివి పై స్థాయిలో స్థిరపడాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని వారు అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెరిట్ సాధించిన విద్యార్థులను సన్మానం చేస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని వారన్నారు. సమాజంలో చదువు ఒకటే గుర్తింపు ఇస్తుందని దోచుకోలేని ఆస్తి అంటే ఒక చదివేనని అన్నారు. ఇష్టపడి చదువుకొని పుట్టిన ఊరు పేరు నిలబెట్టాలని వారు అన్నారు. ఈ సందర్భంగా 40 మంది మెరిట్ విద్యార్థులకు మెమోంటోస్ ఇచ్చి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్ స్ఫూర్తి తో కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వసతి గృహాధికారి పొన్నం మానస గౌడ్ ఫారెస్ట్ సూపరింటెండెంట్ గడ్డం శ్రీధరగౌడ్ బొంబోతుల విజయ్ కుమార్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ గుండె బోయిన శ్రీనివాస్ గౌడ్ నవీన్ గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కందుల బాబు గౌడ్ గడ్డం శ్రీధర్ గౌడ్ దుంపిల్ల గూడెం ఉప సర్పంచ్ బండి శేఖర్ గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు పులి నర్సింగం గౌడ్ ముత్యాల రవీందర్ గౌడ్ తాటి సత్యం తో పాటు 40 మంది విద్యార్థులు వారి పేరెంట్స్ మొత్తం 60 మంది పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం

**ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన.**
**ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరైన 10 గ్రామాల ప్రజలు.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి దనసరి అనసూయ సీతక్క.**









**ములుగు జిల్లా ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్):** ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్య దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని,గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి స్థానిక గ్రామాలకే జిల్లా యంత్రాంగం కదిలి వస్తుందని, ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, కన్నాయి గూడెం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో 10 గ్రామాల ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో తుపాకులగూడెం, లక్ష్మీపురం, రాజన్నపేట గ్రామాల ప్రజల నుంచి, ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, ఐలాపురం, చింతగూడెం, సర్వాయి, కంతనపల్లి, ఏటూరు గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షల అంచనా విలువతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, సి ఆర్ ఆర్ - ప్లెయిన్ నిధులతో 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్స్ లను, ముప్పనపల్లి గ్రామంలో బోరే గూడెం నుండి ఎస్టి కాలనీ వరకు ఎస్ టి ఎస్ డి ఎఫ్ 145.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు, సి ఆర్ ఆర్ - ప్లెయిన్ నిధులతో 115.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రెయిన్స్ లను మంత్రి అనసూయ సీతక్క,ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి ప్రారంభించి, నూతన అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను వారి చెంతనే పరిష్కరించాలనే లక్ష్యంతో కన్నాయిగూడెం మండలంలో రెండు ప్రధాన కేంద్రాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ముప్పనపల్లి, దేవాదుల లక్ష్మీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా 10 గ్రామాల సర్పంచ్ లు ఆయా గ్రామాలకు కావలసిన అభివృద్ధి పనులు స్థానిక సమస్యలను వివరించడం జరిగిందని, గ్రామస్తుల నుంచి నేరుగా వారి సమస్యలను తెలుసుకుంటూ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా కేంద్రానికి దూరంగా, వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కన్నాయిగూడెం మండల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా అధికారులే నేరుగా గ్రామాలకు తరలివచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక సర్పంచులు, ప్రజల నుంచి నేరుగా గ్రీవెన్స్ స్వీకరించి, సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందని, ఇతర సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు ఉన్న సమస్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోడెద్దుల వలె కలిసి పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి మనన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.,సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**







**ములుగు జిల్లా ప్రతినిధి మే 14( పీపుల్స్ న్యూస్):** జిల్లాలో అధిక వర్షపాతం వల్ల సంభవించే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా తో కలిసి వరదల నిర్వహణకు నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్సైజ్, మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాలపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గదిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంభవించే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టవలసిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలు,సమన్వయ విధానాలపై విస్తృతంగా సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 15-05-2026 తేదీ శుక్రవారం రోజున నిర్వహించనున్న టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ 18-05-2026 తేదీన సోమవారం రోజున నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమాలకు వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి, ములుగు ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని,వరదల సమయంలో చేపట్టవలసిన ఎవాక్యుయేషన్ చర్యలు, సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానం,అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ప్రొఫెసర్, మాజీ ఎంపీ సీతారాం నాయక్.



**ములుగు జిల్లా ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లాలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి, అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి అటు మొక్కజొన్నలు, వరి ధాన్యానికి అధిక సంఖ్యలో కటింగ్ చేపడుతున్న దళారులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ ప్రొఫెసర్, సీతారాం నాయక్ జిల్లా కలెక్టర్ బోర్ఖ డే హేమంత్ సహదేవరావుకు తెలిపారు. అటు రాష్ట్రం లో ఇటు దేశంలో నరేంద్ర మోడీ 10 వాక్యాలపై తెలియపరిచిన . ఈ దేశంలో కానీ రాష్ట్రంలో కానీ పొల్యూషన్ తగ్గించడం కోసమే ఇంధనం అదనంగా వాడకూడదని తెలియపరిచారు. అలాగే ముడిచారుకులు ఎక్కువ రేట్లు పెట్టి బంగారం నగలు కొనుగోలు చేసి ఇబ్బందులు పడద్దని ప్రజలకు తెలిపారు. ఒక తండ్రి లాగా ప్రజలను చూసుకునే బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలు తెలిపారు. ఈ దేశ ప్రజలు ఎవరు ఎవరు నష్టపోవద్దని వారు ఈ వాగ్దానాలను చేపట్టారు. కావాలనే బిజెపి పార్టీపై అనుచిత వ్యాఖ్యలు, రాజకీయంగా దెబ్బతియాలి కొంత మంది రాజకీయ పక్షంగా కొన్ని విమర్శలు చేస్తున్నారు. ఎవరు ఎన్ని రాజకీయ కొనములో మాట్లాడిన ఎన్ని ఇబ్బందులు పాలు చేసిన వచ్చేదిమా బీజేపీ పార్టీ అని తెలిపారు.బిజెపి పార్టీపై బిజెపి నాయకులపై రాజకీయ కొనములో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎంపీ సీతారాం నాయక్. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేస్తాం గతంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది మూడోసారి బిజెపి పార్టీ అధికారంలోకి వస్తది అని మాజీ ఎంపీ సీతారాం నాయక్ తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి -- షాదీ ముబారక్

**-- 107 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**బాలానగర్ మే15 ( పీపుల్స్ న్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 107 మంది లబ్ధిదారులకు చెక్కులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెర్వో కార్యాలయంలో ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే మానవతా దృక్పథంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను దేశంలోనే ప్రత్యేకంగా ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలు ఆర్థికంగా ఊరట పొందాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని హామీలు ఇచ్చి ఆడబిడ్డలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పాలన అందించిందన్నారు. అలాగే రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ వంటి పథకాలు తెలంగాణకే కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తిరిగి ప్రజలు కేసీఆర్ నాయకత్వానికే మద్దతు ఇస్తారని మళ్లీ ముఖ్యమంత్రి గా కేసీఆర్ బాధ్యతలు చేపట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మహేశ్వరి శ్రీహరి, ఆవుల రవీందర్ రెడ్డి, పందాల సతీష్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ నాయకురాలు కల్పనకు ఘన జన్మదిన వేడుకలు

**-- బండి రమేష్ ఆశీస్సులు... శాలువాతో సత్కారం**





**బాలానగర్ మే15 ( పీపుల్స్ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్‌లో డివిజన్ పరిధిలోని సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు కల్పన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, బండి రమేష్ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి ఆమె సేవలను అభినందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కల్పన కాంగ్రెస్ పార్టీలో ఎంతో చురుకుగా పనిచేస్తూ మహిళా నాయకత్వానికి ఆదర్శంగా నిలుస్తున్నా రని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ కూకట్ పల్లి వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బి-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, జయ, అపర్ణ, రేణుక, తూము వేణు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ జాయింట్ సెక్రటరీ అశోక్ చారి తదితరులు పాల్గొని కల్పనకు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతా వరణంలో జరిగి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల సందడితో ఉత్సాహభరితంగా మారాయి.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సమర్థవంతంగా అమలు చేయాలి

**ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం.**
**ఓటరు జాబితా పారదర్శకంగా, కచ్చితత్వంగా రూపొందించాలి.**
**: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్**






**ములుగు జిల్లా ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించాలని, ఓటరు జాబితా పారదర్శకంగా కచ్చితత్వంగా రూపొందించాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు. గురువారం భారత ఎన్నికల సంఘం కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, న్యూఢిల్లీ కార్యాలయం నుండి, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై శిక్షణ కార్యక్రమం పై అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్స్, జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియోసమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను నవీకరించేందుకు 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 3వ దశను అమలు చేస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం 2026 మే 14న ప్రకటించిందని తెలిపారు 2026 మే 30 నుండి అక్టోబర్ 14 వరకు, 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు సుమారు 36.73 కోట్ల మంది ఓటర్ల ఇంటింటి ధ్రువీకరించనున్నట్లు పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఓటరు జాబితాలను శుద్ధి చేసి ఖచ్చితత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ బి రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన ఓటర్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్ల తొలగింపు, ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే వాటి గుర్తింపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఓటర్లకు ప్రత్యేక ఎన్యుమేషన్ ఫార్మ్ అందజేసి వారి వివరాలను ధృవీకరించనున్నట్లు వెల్లడించారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫామ్-6, తొలగింపుల కోసం ఫామ్-7, సవరణలు, మార్పుల కోసం ఫామ్-8 వినియోగించాలని సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో చోటు పొందేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్, ఐటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను రోడ్డున పడేసిన కాంగ్రెస్ పాలన..!

**ధాన్యం కొనుగోళ్లలో జాప్యం.. క్వింటాకు 5-8కిలోల తరుగు..**
**అన్నదాతపై బహిరంగ దోపిడీ!!**
**ప్రకృతి ఒకవైపు.. ప్రభుత్వ నిర్లక్ష్యం మరోవైపు..!**
**బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న**



**ములుగు జిల్లా ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులపై బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజా ప్రభుత్వం" పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో రైతన్నకు కష్టాలు, కన్నీళ్లు, నష్టాలే మిగిలాయని మండిపడ్డారు. గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం రాశులతో రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నా, కొనుగోళ్లలో తీవ్ర జాప్యం కొనసాగుతోందన్నారు. క్వింటాకు 5నుంచి 8 కిలోల వరకు తరుగు పేరుతో రైతుల రక్తం చెమటల పంటను దోచుకుంటున్నారని, ఇది రైతుపై జరుగుతున్న ఘోర అన్యాయమని భూక్య జంపన్న ధ్వజమెత్తారు. ఒకవైపు అకాల వర్షాలతో ధాన్యం తడిసి నాణ్యత కోల్పోతుండగా, మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో సరైన రక్షణ చర్యలు లేక రైతు పూర్తిగా నష్టపోతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తుతో విలవిలలాడుతున్న రైతన్నను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, చేతులెత్తేసి చూస్తోందని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా గిట్టుబాటు ధర, వేగవంతమైన కొనుగోళ్లు, కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలతో రైతును గౌరవించిందని గుర్తు చేశారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు రక్షణ లేదు, ధాన్యానికి భరోసా లేదు, కొనుగోలు కేంద్రాల్లో న్యాయం లేదని తీవ్రంగా విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో జాప్యాన్ని తొలగించి, తరుగు దోపిడీని అరికట్టి, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు. రైతన్నను ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు.

# రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం...

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు**
**హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**





**ఖమ్మం /పాలేరు/ మే14/(పీపుల్స్ న్యూస్):** రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారుఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం,నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జీ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచేలా చర్యలు

**నకిలీ విత్తనాలను అరికట్టేందుకే చర్యలు**
**మండల టాస్క్ ఫోర్స్ అధికారులు ఏవో పి సురేందర్ రెడ్డి, ఎస్ఐ ముప్పు సురేష్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మే 14,(పీపుల్స్ న్యూస్)** రాబోవు వర్షాకాలం 2026 వ్యవసాయ సీజన్ లో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చి..నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు మండల టాస్క్ ఫోర్స్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారి పి సురేందర్ రెడ్డి, ఎస్ఐ ముప్పు సురేష్ లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని విత్తన మరియు ఎరువులు, పురుగు మందుల విక్రయదారుల షాపుల్లో గురువారం వారు అకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. వచ్చే వర్షాకాలం సీజన్ లో పంటలు వేసే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే చర్యల్లో భాగంగా విత్తన నియంత్రణ మరియు చట్టాల అమలు కొరకు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం ఏర్పడిందని, ఆ టీంలో వ్యవసాయ శాఖ అధికారితో పాటు ఎస్ఐ ఉంటారని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా పత్తి విత్తనాల లభ్యత మరియు నిల్వలు, ఎరువుల లభ్యత మరియు నిల్వలు, లైసెన్స్ వివరాలు, కొనుగోలు రసీదులు, అమ్మకపు బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ పట్టికలు, ధరల పట్టికలు మొదలగునవి పరిశీలించి తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రతి విత్తన మరియు ఎరువులు, పురుగుమందుల డీలర్లు చట్టాలకు లోబడి విక్రయాలు జరపాలని సూచించారు. లేకుంటే చట్టంలో పొందుపరిచిన నియమాలననుసరించి చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ అందరికీ కనిపించే విధంగా ఎదురుగా పెట్టాలన్నారు. స్టాక్ రిజిస్టర్ మరియు బిల్లు బుక్కులపై వ్యవసాయ అధికారితో సర్టిఫై చేయించుకోవాలన్నారు. డీలర్లు తప్పనిసరిగా రైతు కొనుగోలు చేసిన సరుకులకు బిల్లులు/రశీదులు ఇవ్వాలన్నారు. బిల్లులపై తప్పనిసరిగా డీలర్ యొక్క లైసెన్స్ నెంబర్ వేయాలన్నారు. స్టాక్ బోర్డ్ అందరికీ కనిపించే విధంగా ఎదురుగా పెట్టాలని, రోజువారి నిల్వల వివరాలను బోర్డుపై రాయాలన్నారు. బ్లాక్ మార్కెటింగ్, ఎక్కువ ఎమ్మార్పీకి అమ్మితే లైసెన్స్ రద్దు చేయబడుతుందన్నారు. లైసెన్స్ లో పేర్కొన్న గోడౌన్ లో మాత్రమే సరుకును నిల్వ చేయాలని, లేనియెడల అనధికారికంగా పేర్కొని సరుకును స్వాధీనం చేసుకోవడం/సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సరుకును లెక్కపెట్టే విధంగా నిల్వ చేయాలని సూచించారు. డీలర్లు సరుకులను ప్యాకెట్ రూపంలో మాత్రమే అమ్మకం చేయాలని, లూజుగా అమ్మకం జరపరాదన్నారు. లైసెన్స్ లో పేర్కొన్న అడ్రస్ లో మాత్రమే అమ్మకం గానీ, నిల్వలు గానీ చేయాలన్నారు. డీలర్లు చట్టంలో పొందుపరిచిన విధంగా రికార్డులు, రిజిస్టర్లు, బిల్లులు విధిగా పాటించాలన్నారు. నకిలీ విత్తనాల భారీ నుండి రైతులను కాపాడేందుకే ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి పి సురేందర్ రెడ్డి, ఎస్ఐ ముప్పు సురేష్ లు తెలిపారు.

# నీట్ పై నిరసన సెగ....బగ్గుమన్న ప్రజాసంఘాల ఐక్యవేదిక

**ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ముందడి ఇస్రాయిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం....**




**ఖమ్మం /తిరుమలాయపాలెం/మే14/(పీపుల్స్ న్యూస్ ):** నీట్ పై మొదలైన నిరసన సెగ ప్రజా సంఘాల ఇచ్చేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ నేత్రుత్వంలో గురువారం ఉదయం నీట్ కృష్ణపట్నం లీకేజీ పై ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. నీట్ ప్రశ్నాపత్రం మెసేజ్ ద్వారా నీటిను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తప్పుపడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ తీసుకున్న ఈ నిర్ణయం మూలంగా దేశవ్యాప్తంగా 28 లక్షల మంది విద్యార్థులు నిరాశ్రయులు అయినారని అందులో తెలంగాణ నుంచి సుమారుగా 70 వేల మంది విద్యార్థులు రోడ్డు న పడ్డారని,ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 98సార్లు ప్రశ్నపత్రాలు లీకేజీ జరిగి విద్యార్థులు రోడ్డున పడ్డారని ఈ 12 సంవత్సరాలలో దళిత పేద విద్యార్థులను రోడ్డున పడేసిందని వాపోయారు. నీట్ పరీక్ష రద్దవటంతోదేశవ్యాప్తంగా విద్యార్థుల ఆగ్రహ జ్వాలలు పగిలిస్తున్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) పరిధిలో జరుగుతున్న విధానాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇటీవల తీసుకున్న నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో కూడా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. సంఘాల నాయకులు మాట్లాడుతూ, నిట్ పరిపాలన వ్యవహార శైలి విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం సమర్పిస్తూ, రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడాలని కోరారు. విద్యా వ్యవస్థలో సమానత్వం, న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది విద్యార్థులు ఈ నిరసనలకు మద్దతుగా రోడ్డెక్కే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఇది కేవలం ఒక సంస్థకు పరిమితమైన సమస్య కాకుండా, విద్యా విధానాలపై దేశవ్యాప్తంగా పెరుగుతున్న అసంతృప్తికి నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఈ నిరసనలు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# మన శరీరంలో కాలేయం అత్యంత కీలకమైన అవయవం

**-మొగుళ్లపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ నవత**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్):**మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవాలలో కాలేయం (లివర్ )ఒకటని, ఇది శరీరంలో అనేక ముఖ్యమైన జీవక్రియలకు కేంద్ర బిందువుగా పనిచేస్తుందని, మనం తీసుకునే ఆహారం, నీరు, ఔషధాలు వంటి అన్ని పదార్థాలను శుద్ధి చేయడంలో కాలేయం ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఇది 500లకు పైగా ముఖ్యమైన విధులను నిర్వహిస్తుందని మొగుళ్ళపల్లి మండల వైద్యాధికారిణి డాక్టర్ నవత అన్నారు. గురువారం మొగుళ్లపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాలేయానికి ప్రత్యేకంగా పునరుత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వలన తీవ్రమైన నష్టం కలగవచ్చని, ముఖ్యంగా కాలేయం దెబ్బతిన్న ప్రారంభ దశలో లక్షణాలు కనిపించకపోవడం వల్ల దీనిని నిశ్శబ్దహంతకుడు అని పిలుస్తారని తెలిపారు. ప్రస్తుతం కాలేయ వ్యాధులు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్నాయని, మద్య సేవనం మాత్రమే కాకుండా అధిక కొవ్వు వున్న ఆహారం, జంక్ ఫుడ్, వ్యాయామం లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి కారణంగా "నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ " కేసులు కూడా ఘననీయంగా పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు.ప్రతిరోజు కనీసం 30 నుండి 45 నిమిషాలు వ్యాయామం చేయాలని, సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్, అధిక కొవ్వు పదార్థాలు, చక్కెర పానీయాలు తగ్గించాలన్నారు. మద్యపానం పూర్తిగా నివారించాలని, తగినంత నీరు తాగాలని, ఏడాదికి ఒకసారి కాలేయ పనితీరు పరీక్షలు చేయించుకోవాలన్నారు. హెపటైటిస్ బి వంటి వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని, "మంచి అలవాట్లు -పటిష్టమైన కాలేయం"అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలన్నారు. ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణంలో పౌరుల ఆరోగ్యమే కీలకమని, కాలేయము మన శరీరంలోని నిశ్శబ్ద ఇంజన్ వంటిదని, అది ఎంత స్మూత్ గా రన్ అయితే, మన జీవితమంతా కాలం సాఫీగా సాగుతుందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మన కాలేయాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేద్దాం. కాలేయ రక్షణ జీవన రక్ష అని గుర్తిద్దామన్నారు.


# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి.

**కొనుగోలు సెంటర్లో రైతుల సమస్యలు పరిష్కరించాలని**
**ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ వినతిపత్రం.**
**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.**
**జిల్లా ప్రధాన కార్యదర్శి**
**ఎండి అంజాద్ పాషా**



**ములుగు జిల్లా ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు ములుగు జిల్లా కలెక్టర్ కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు జిల్లా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని. ములుగు జిల్లాలోని ధాన్యం మొక్కజొన్న కొనుగోలు సెంటర్లో రైతుల సమస్యలు పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు డిసిసిలకు ఎన్నికలు నిర్వహించకుండా పోవడం మూలంగా సహకార వ్యవస్థ కుంటుపడి రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు కావున వెంటనే ఎన్నికలు నిర్వహించి సహకార సంఘాలను రైతులను ఆదుకోవాలని అన్నారు. ములుగు జిల్లాలోని ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులు అనేక సమస్యలతో సతమౌతమవుతున్నారన్నారు. తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ నీ అరికట్టాలని, లారీల కొరతను నివారించాలని. ట్రాక్టర్లకు కిరాయిలు చెల్లించాలని. కొనుగోలు సెంటర్లో కాంట తర్వాత రసీదులు ఇవ్వాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలని ములుగు జిల్లా అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ వినతి పత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు. బానోతు నారాయణ సింగ్. మంజు నాయక్. తోట శాంతమ్మ కొట్టం సమ్మయ్య రాజన్న రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించరా కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం



**అమరావతి :** సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సకాలంలో రాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రాని అధికారుల నుంచి వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని సీఎస్?ను ఆదేశించారు. ఇంధన పొదుపుపై చర్చించేందుకు అధికారులు గైర్హాజరు కావడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు.సమావేశానికి కార్యదర్శులు సకాలంలో హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో జరిగిన సమావేశంలో అజెండా అంశాలు ముగిసిన అనంతరం తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు.' సమాచారం ఇవ్వలేదా' అంటూ ప్రశ్న: ఇంధన పొదుపుపై చర్చించేందుకు మొదటి అజెండాగా పెట్టాలని గత రాత్రే సీఎం సీఎస్ కె. విజయానంద్‌కు స్పష్టం చేశారు. అయితే సంబంధిత అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడంతో సీఎం అసహనం వ్యక్తం చేశారు. అధికారులు లేకపోవడంతో వారికి 'సమాచారం సరిగ్గా ఇవ్వలేదా?' అని విజయానంద్‌ను ప్రశ్నించారు. ఇచ్చానని విజయానంద్ బదులిచ్చారు.వివరణ తీసుకుని చర్యలు: సమయపాలన పాటించని అధికారుల తీరుపై సీఎం మండిపడ్డారు. సమయానికి రాని అధికారుల నుంచి వెంటనే వివరణ తీసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జరిగే సమావేశాల వ్యవహరించవద్దని హెచ్చరించారు.

## పత్తి కుమార్ కి మేడ్చల్ మల్కాజిగిరి ఎస్సి విభాగం నాయకుల ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలో కృతజ్ఞత సభ ....



**బాలానగర్ మే15 ( పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో జిల్లా మరియు రాష్ట్ర కమిటీల పోస్టుల భర్తీకి సంబంధించి కీలక సమావేశం ఘనంగా నిర్వహించారు.మేడ్చల్ పట్టణంలోని గార్డెన్స్, కెఎల్ఆర్ వెంచర్లో గురువారం సాయంత్రం 4 గంటలకు జరిగిన ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం అబ్జర్వర్ పత్తి కుమార్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులుగా నాకు పనిచేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి నాకు అవకాశం కల్పించి నా వెన్నంటి ఉండి నన్ను అన్ని విధాలుగా ప్రోత్సహించిన రాష్ట్ర మాజీ ఎస్సి విభాగం అధ్యక్షులు ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రితం గారికి అలాగే నేను ఏ కార్యక్రమం ఎస్సి విభాగం తరపున తీసుకున్న విజయవంతం చేసిన నా మేడ్చల్ మల్కాజిగిరి దళిత విభాగం నాయకులకు కార్యకర్తలకు అక్క చెల్లెళ్లకు అన్న తమ్ముళ్లకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ఈ కార్యక్రమం లో పీజీ సుదర్శన్ బుగ్గ మైసయ్య కావాలి చెన్నైయ్య మధు మోహన్ కుర్రి మహేష్ పానుగంటి మహేష్ శ్రీనివాస్ బిక్షపతి జల్లా శివ మహేష్ కుమార్ గండి సునీత సాయికిరణ్ నవీన్ భాను రవీందర్ రమేష్ సాయి మురళి కృష్ణ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలపై కలెక్టర్ సీరియస్

**-పీఏసీఎస్ సీఈవో సాగర్, పీసీసీ ఇన్చార్జీ ప్రశాంత్ సస్పెండ్**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మే 14 (పీపుల్స్ న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పీఏసీఎస్ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఒకటి దానికి ఉప కేంద్రంగా మొట్లపల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం మరో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను అధికారులు ఏర్పాటు చేశారు. అదే విధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలో 9 ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పండించిన ధాన్యంను కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కల్పించవద్దని, రైతులు పండించిన ధాన్యంకు ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా గన్నీ బ్యాగులను అప్పగించి..కొనుగోలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కో-ఆపరేటివ్ సహకార సంస్థ అధికారి వాల్యానాయక్ సంబంధిత మండల కో-ఆపరేటివ్ సహకార సంస్థ అధికారులకు ఎన్నిమార్లు సూచనలు ఇచ్చినప్పటికీ, వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన మంగళవారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో కలెక్టర్ పర్యటన సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం పీపీసీని తనిఖీ చేసి, కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా..ధాన్యం కొనుగోలు నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు ధాన్యం కొనుగోలు రసీదులు ఇవ్వకుండా నిర్వాహకులు మిల్లులకు తరలించినట్లు తనిఖీలో కలెక్టర్ గుర్తించారు.

అంతేకాకుండా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇతర అవకతవకలకు పాల్పడుతూ..రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ..దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తున్న సంబంధిత కో-ఆపరేటివ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మండలంలో 9 వరిధాన్యం కేంద్రాలకు తోడు సంబంధిత మండల కో-ఆపరేటివ్ అధికారులకు ఇష్టం వచ్చిన గ్రామాలలో అధికారుల అనుమతి లేనప్పటికీ మరో నాలుగు వరిధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి..దళారీ వ్యవస్థతో పాటు అవినీతికి ఆజ్యం పోశారని భావించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీఈవో అప్పం సాగర్, మొట్లపల్లి పీసీసీ ఇన్చార్జీ ప్రశాంత్ లను సస్పెండ్ చేసినట్లు జిల్లా కో-ఆపరేటివ్ సహకార సంస్థ అధికారి వాల్యానాయక్ తెలిపారు.

# ఉబర్ సీఈఓతో సమావేశం.. ఎక్స్‌లో వివరాలు తెలియజేసిన మంత్రి లోకేశ్



**అమరావతి, మే 14:** ఏపీలో ప్రముఖ సంస్థల పెట్టుబడులు, ఆయా సంస్థల ప్రతినిధులతో కీలక సమావేశాలకు సంబంధించిన వివరాలను మంత్రి నారా లోకేశ్ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేస్తుంటారు. తాజాగా ఉబర్ గ్లోబల్ లీడర్‌షిప్ టీమ్‌తో సీఎం చంద్రబాబు సమావేశం, చర్చించిన అంశాలను ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఉబర్ సీఈవో దారా ఖోస్రోషాహి() నేతృత్వంలో ప్రత్యేక సమావేశం జరిగిందన్నారు. టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్‌పై విస్తృతంగా చర్చలు జరిపినట్లు చెప్పారు. స్కిల్లింగ్, అర్బన్ ట్రాన్స్‌పోర్టేషన్ భవిష్యత్తుపైనా చర్చించామన్నారు. భవిష్యత్తు నగర రవాణా విధానాలు, గ్లోబల్ కంపెనీలతో భాగస్వామ్యాల బలోపేతం పై, ఆధునిక మొబిలిటీ సొల్యూషన్స్‌పై ఉబర్ టీమ్‌తో సమీక్ష నిర్వహించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలపై చర్చలు జరిగాయని మంత్రి లోకేశ్ వెల్లడించారు. గ్లోబల్ లీడర్లతో చర్చలు ఎప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ, ఇన్నోవేషన్ అవకాశాలపై దృష్టి సారించాలంటూ లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్ - 12 టవర్లలో సౌకర్యాలు ఎలా ఉన్నాయంటే



**అమరావతి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోజూ అమరావతి అనే పేరు వినబడుతూనే ఉంది. అభివృద్ధి పనుల్లోనూ వేగం పెరిగింది. దశల వారీగా అక్కడి భవనాల నిర్మాణం పూర్తవుతోంది. అమరావతి కేంద్రంగా పరిపాలన సాగాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రతినిధులకు ఇక్కడే నివాసాలు ఏర్పాటు చేయాలని భావించింది ప్రభుత్వం. తగ్గట్టుగానే అత్యాధునిక సౌకర్యాలతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్ల నిర్మాణం పూర్తైంది.వర్షాకాల సమావేశాల నాటికి కేటాయింపులు జరిగేలా కసరత్తు ప్రారంభమైంది. ఇవి ఒక్కటే కాదు. ఐఏఎస్ అధికారుల నివాస సముదాయాల నిర్మాణ పనులూ జోరుమీదున్నాయి. మంత్రుల నివాసాల నిర్మాణమూ జరుగుతున్నా ఇవి పూర్తి కావడానికి ఇంకాస్త సమయం పట్టేలా ఉంది. మొత్తంగా చూస్తే అమరావతి కొత్త కళ సంతరించుకుంటోంది. మరి ఈ నిర్మాణాలు ఎలా ఉన్నాయి? ఏ విధంగా ఇళ్లు నిర్మిస్తున్నారు? అనే విశేషాలు వివరంగా చూద్దాం.12 టవర్లలో 288 క్వార్టర్స్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత నిర్ణీత గడువులోగా అమరావతిలో నిర్మాణాల పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకుంది. దానికి తగ్గట్టుగానే పనులు జరుగుతున్నాయి. అమరావతి కేంద్రంగా చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్స్ నిర్మాణం పూర్తై తుదిదశకు చేరుకుంది. వీటిని ఈ నెలలోనే సాధారణ పరిపాలన శాఖకు అప్పగించనున్నారు. స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, ఆస్పత్రి సౌకర్యాలు, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ భవనాలకు సంబంధించిన ఎక్స్‌టీరియర్ పనులు ఇప్పటికే పూర్తి కాగా, ఇంటీరియర్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ భవనాలు అప్పగించే ప్రక్రియ పూర్తయితే, రానున్న అసెంబ్లీ సమావేశాల నాటికి అన్ని పార్టీల నాయకులకు ఇక్కడే వసతి కల్పించనున్నారు. ఫలితంగా ప్రజా ప్రతినిధులు రాజధానిలో అందుబాటులో ఉండి కార్యకలాపాలను నిర్వహించుకోవడానికి వీలవుతుంది. ఈ నివాస ప్రాంతాలను అత్యాధునిక గేటెడ్ కమ్యూనిటీ తరహాలో తీర్చిదిద్దారు. నివాసాలతో పాటు పిల్లల ఆడుకునే స్థలాలు, బాస్కెట్ బాల్ కోర్టులు, వినోద కేంద్రాల వంటి సౌకర్యాలు ఉన్నాయి. భవనాల చుట్టూ ఉన్న రహదారులు, ఫుట్ పాత్‌లు, గ్రీన్ బెల్ట్, గార్డెన్ ఏరియాల అభివృద్ధి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ సరఫరా వంటి కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంది.

# ఉమ్మడి అనంతపురం జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లు



**గుంతకల్లు(అనంతపురం):** ఉమ్మడి అనంతపురం జిల్లా మీదుగా ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. హైదరాబాద్-బెళగావి (వయా గుంతకల్లు) మధ్య వీక్లీ రైలును నడపాలని బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. బెళగావి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ (17072) రైలు ఈ నెల 15 నుంచి మొదలవుతుంది. బెళగావిలో శుక్రవారాల్లో మధ్యాహ్నం ఒంటగంటకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7 గంటలకి హైదరాబాద్‌కు చేరుకుంటుంది. దీని తిరుగు ప్రయాణపు రైలు ఈ నెల 21వ తేదీ నుంచి హైదరాబాద్‌లో గురువారాల్లో సాయంత్రం నాలుగున్నరకు బయలుదేరి శుక్రవారం ఉదయం పదిన్నరకు బెళగావికి చేరుకుంటుంది. ఈ రైలు హైదరాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాం దూరు, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, బళ్లారి, దరోజి, తోరణగల్లు, హోస్పేట, కొప్పల్, గదగ్, హుబ్లీ, ధార్వాడ, లోండా, ఖానాపూర్ స్టేషన్ల మీదుగా బెళగావికి చేరుతుంది.ప్రత్యేక రైళ్ల రెగ్యులరైజేషన్గుంతకల్లు మీదుగా నడిచే రెండు ప్రత్యేక రైళ్లను రెగ్యులరైజ్ చేశారు. బెంగళూరు-బీదర్ ప్రత్యేక రైలును (16559) ఈ నెల 15వ తేదీ నుంచి బైవీక్లీ (శుక్ర, ఆదివారాలు) ఎక్స్‌పట్రస్గా రెగ్యులరైజ్ చేశారు. దీని తిరుగు ప్రయాణపు రైలును(16560) ఈ నెల 16వ తేదీ నుంచి శని, సోమవారాల్లో నడిచే బైవీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా మార్చారు. ఈ రైలు యల్వాంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, , కృష్ణా, యాద్గిర్, వాడి, షాహాబాద్, కలబురగి, హుమ్నాబాద్ స్టేషన్ల మీదుగా వెళుతుంది.బెంగళూరు కంటోన్మెంటు-కలబురగి (16563) ఎక్స్‌పట్రస్ను ఈ నెల 16 నుంచి వీక్లీ (శనివారాల్లో నడిచే) ఎక్స్‌పట?ప్రగా రెగ్యులరైజ్ చేశారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (16554)ను 17వ తేదీ నుంచి ఆదివారాల్లో నడుస్తుంది. ఈ రైలు యల్వాంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, వాడి, షాహాబాద్ స్టేషన్ల మీదుగా వెళుతంది.తాడిపత్రి మీదుగా..తాడిపత్రి మీదుగా తిరుపతి-ఓకా-తిరుపతి మధ్య వీక్లీ రైలు ఈ నెల 14న ప్రారంభిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. తిరుపతి-ఓకా వీక్లీ ఎక్స్‌ప్రెస్ (19559) రైలు తిరుపతిలో ఉదయం 8.15 గంటలకు బయలుదేరి, 11.54 గంటలకు తాడిపత్రికి గంటలకు ఓకాకు చేరుకుంటుంది. దీని తిరుగు ప్రయాణపు రైలు (19560) ఓకాలో రాత్రి 11.55 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 4.13 గంటలకు తాడిపత్రికి, రాత్రి 11.30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

# ఏపీలో కాన్వాయ్‌ను తగ్గించుకున్న సీఎం, మంత్రులు.

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ కు చెందిన సీఎం, మంత్రులు అప్పుడే పొదుపు మంత్రాన్ని అమలు చేస్తున్నారు. ఇటీవల తెలంగాణలో జరిగిన బీజేపీ బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు చర్యలు పాటించాలని దేశ ప్రజానికానికి పిలుపునిచ్చారు.దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా రాష్ట్రంలో పొదుపు చర్యలను త్వరలో అమలు చేస్తామని ప్రకటించిన మరుసటి రోజే గురువారం నుంచే మంత్రులు తమ తమ కాన్వాయ్‌ను పెద్ద ఎత్తున తగ్గించుకున్నారు. చంద్రబాబు కాన్వాయ్ ) లో మొత్తం 11 వాహనాలకు గాను నాలుగు వాహనాలకే పరిమితం చేశారు.సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర ప్రభుత్వం జడ్ భద్రతలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, అనిత తదితరులు వాహనాల శ్రేణిని తగ్గించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్కార్ట్ లేకుండా నీటి పారుదల శాఖ మంత్రి రామానాయుడు సెక్రటేరియట్‌కు చేరుకోగా మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, డీఎస్‌బీవీ స్వామి, పయ్యావుల కేశవ్, మండిపల్లి, ఒక్కో వాహనంతోనే మంత్రి వర్గ సమావేశానికి చేరుకున్నారు.

## కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్ 11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్



**కేరళ :** కేరళ ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. 10 రోజులుగా సాగుతున్న మల్లగుల్లాలు, చర్చల అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య జరిగిన హోరాహోరీ పోటీలో చివరకు సతీశన్ వైపే అధిష్ఠానం మొగ్గుచూపింది. ఉద్ధండుల మధ్య జరిగిన పోటీలో, పినరయి విజయన్ సర్కార్‌పై పోరాడిన అనుభవం సతీశన్‌కు కలిసి వచ్చింది. దిల్లీలో ఖర్గే, రాహుల్ గాంధీ కసరత్తు, తిరువనంతపురంలో జరిగిన శాసనసభాపక్ష సమావేశం వెరసి కేరళ సీఎంగా సతీశన్ ఎంపిక జరిగింది. బుధవారం కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ భేటీ అయి తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నిర్ణయాన్ని కేరళ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపా దాసమున్షీ, పార్టీ కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ప్రకటించారు."2026 మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు." అని కేరళ ఇంచార్జ్? దాస్‌మున్షీ అన్నారు. అయితే, ప్రమాణ స్వీకారం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నించగా, తాను కేరళ వెళ్లిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు: కేసీ వేణుగోపాల్‌కేరళ సీఎంగా వీడీ సతీశన్ ఎంపికను స్వాగతిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదని వెల్లడించారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని స్పష్టం చేశారు. సతీశన్ నాయకత్వంలో కేరళ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. "సతీశన్ ఎంపికపై ఎలాంటి అసంతృప్తి లేదు. నేను పూర్తిగా సంతృప్తిగా ఉన్నాను. అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తాను. కాంగ్రెస్‌లో హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం. అన్నిరకాలుగా ఆలోచించే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది" అని కేసీ వేణుగోపాల్ మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌ను ఎంపిక చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతిస్తున్నారని కేరళౡజజ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ అన్నారు. ౠ×జజ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్, అలాగే రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ సాయంత్రం 4 గంటలకల్లా తిరువనంతపురం చేరుకుంటారని తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం అసెంబ్లీ ప్రాంగణంలో పార్టీ ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశం జరుగుతుందని జోసెఫ్ వెల్లడించారు. ఖణఖీ కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులతో చర్చించిన అనంతరం గవర్నర్‌ను ఎప్పుడు కలవాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటమని చెప్పారు.వరుసగా ఆరుసార్లు విజయం ఎర్నాకుళంకు చెందిన సతీశన్ 1964 మే 31న జన్మించారు. రాజకీయాల్లోకి రాకముందు పదేళ్లు కేరళ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. కేరళ స్టూడెంట్స్ యూనియన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్‌లో కార్యకర్తగా పనిచేశారు. 1996లో జరిగిన తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందారు. ఆ తర్వాత 2001 నుంచి పరావూర్ నియోజకవర్గంలో వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. ఇటీవలి కాలంలో ప్రతిపక్ష నేతగా పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. పదేళ్ల కమ్యూనిస్టుల పాలనకు తెరదించుతూ, 140 స్థానాలకు గాను 102 స్థానాల్లో యూడీఎఫ్ విజయం సాధించడంలో ఆయన వ్యూహాలు కీలకంగా పనిచేశాయి.

## మూడో దశ 'సర్' అమలుకు ఈసీ గ్రీన్ సిగ్నల్.. 16 రాష్ట్రాలు, 3 యూటీల్లో.

**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఓటర్ల జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)' ప్రక్రియను మిగిలిన రాష్ట్రాల్లో అమలు చేసేందుకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మూడో దశ కింద 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ ప్రక్రియను నిర్వహించనున్నట్టు ఈసీ గురువారం ప్రకటించింది. ఇందులో హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్‌లకు మినహాయింపునిస్తున్నట్టు ఈసీ పేర్కొంది. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఆయా ప్రాంతాలకు త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తామని స్పష్టం చేసింది.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పేరిట చేపట్టిన ప్రక్షాళన కార్యక్రమం.. 2025 జూన్-సెప్టెంబర్‌లో బిహార్‌లో తొలి దశ కింద నిర్వహించారు. రెండో దశ 2025 అక్టోబర్ 27న.. ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు మొత్తం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభించింది ఈసీ. ఈ ప్రక్రియ ఫలితంగా మొత్తం ఓటర్ల సంఖ్య సుమారు 10.2 శాతం మేర తగ్గింది. దీంతో ఓటర్ల సంఖ్య 50.99



కోట్ల నుంచి 45.81 కోట్లకు పడిపోయింది. జనగణన ప్రక్రియలో భాగంగా కొనసాగుతున్న ఇళ్ల జాబితా తయారీకి ఉపయోగించే ఉమ్మడి క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని దృష్టిలో ఉంచుకుని మూడో దశ షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు ఈసీ తెలిపింది. ఈ దశలో 3.94 లక్షలకు పైగా బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్లను సర్వే చేస్తా రని పేర్కొంది.'సర్' మూడో దశ షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ప్రధాన ఎన్నికల కమి షనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ.. 'ఓటర్లందరూ ప్రత్యేక సమగ్ర సవరణలో ఉత్సాహంగా పాల్గొనాలి.

## ఛార్‌ధామ్ యాత్రలో ఇప్పటి వరకు 38 మంది భక్తులు మృతి



**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో ఛార్‌ధామ్ యాత్ర మొదలై 26 రోజులు అవుతోంది. అయితే ఇప్పటికే ఆ యాత్రకు బయలుదేరిన భక్తుల్లో 38 మంది మృతిచెందినట్లు తెలిసింది. వివిధ రకాల ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ మరణాలు సంభవించాయని ఉత్తరాఖండ్ అధికారులు చెప్పారు. ఏప్రిల్ 19వ తేదీన ఛార్‌ధామ్ యాత్ర మొదలైంది. ఆ రోజున గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఓపెన్ చేశారు. ఆ తర్వాత ఏప్రిల్ 22, 23 తేదీల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ టెంపుల్స్ తెరిచారు.కేవలం కేదార్‌నాథ్‌లోనే అత్యధికంగా 21 మంది ప్రాణాలు విడిచినట్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తన నివేదికలో పేర్కొన్నది. ఇక బద్రీనాథ్‌లో ఏడు మంది మరణించినట్లు తెలిసింది. గంగోత్రి, యమునోత్రిలో అయిదేసి మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. గుండెపోటు, ఆల్టిట్యూడ్ సిక్నెస్‌తో పాటు అనేక కారణాల వల్ల మృతిచెందారు. బుధవారం సాయంత్రం వరకు సుమారు 11.81 లక్షల మంది యాత్రికులు ఛార్‌ధామ్ ఆలయాలను సందర్శించారు.కేదార్‌నాథ్‌ను అత్యధికంగా 4.91 లక్షల మంది భక్తులు విజిట్ చేశారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని 3.02 లక్షల మంది చేరుకున్నారు. యమునోత్రికి 1.94 లక్షల మంది, గంగోత్రికి 1.92 లక్షల మంది విజిటర్స్ వచ్చారు. ఛార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ల సంఖ్య 33.96 లక్షలు దాటింది. కేదార్‌నాథ్ కోసం సుమారు 11.68 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ- మే 30 నుంచే అమలు

**న్యూ ఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) మూడో దశకు సంబంధించి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ప్రకటన వెలువరించింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి దశల వారీగా చేపట్టనున్నట్లు గురువారం తెలిపింది. దిల్లీ, ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, చండీగఢ్, తెలంగాణ, పంజాబ్, కర్ణాటక, మేఘాలయ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, దాద్రానగర్ హవేలి, డామన్ డయ్యూలో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రి య జరగనుంది. అయితే, మంచు ప్రభావిత ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, లద్దాఖ్ ప్రాంతాల్లో వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్ఐఆర్? షెడ్యూల్?ను తర్వాత ప్రకటిస్తామని పేర్కొంది.మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలనఎస్ఐఆర్ మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు ()లు ఇంటింటికీ వెళ్లి దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలను పరిశీలి ంచనున్నారు. వీరికి రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల బూత్ లెవల్ ఏజెంట్లు (లు సహకరించనున్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్‌కు తప్పనిసరిగా లను నియమించాలని ఎన్నికల సంఘం కోరింది. ఆంధ్రప్రదేశ?లో ఎప్పుడంటే! మరోవైపు, మూడో దశ షెడ్యూల్‌ను రాష్ట్రాల వారీగా ఎన్నికల సంఘం ప్రకటించిం ది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హరి యాణా, చండీగఢ్ ప్రాంతాల్లో జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. అనంతరం జులై 21న




ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరించి, సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల చేయనున్నారు. తెలంగాణ వి ష య ా ని కొ స్తే ! ఇ క , తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25 నుంచి జులై 24 వరకు బీూాలు ఇంటింటికీ వెళ్లనున్నారు. జులై 31న ముసాయిదా జాబితా విడుదల చేసి, అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, దిల్లీ, ఝార్ఖండ్, మేఘాలయ రాష్ట్రాల్లో జూన్ 30 నుంచి జులై 29 వరకు పరిశీలన కొనసాగుతుంది. అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల కానుంది. అలాగే, నాగాలాండ్‌లో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 14 వరకు పరిశీలన ఉండగా, నవంబర్ 22న తుది జాబితా విడుదల చేస్తారు. త్రిపురలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ఇంటింటి పరిశీలన జరగనుంది. డిసెంబర్ 23న తుది జాబితా విడుదల చేయనున్నారు. ఒడిశా, మిజోరం, సిక్కిం, మణిపూర్ రాష్ట్రాల్లో జూన్ 28 వరకు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. జులై 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 4 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. అనంతరం తుది జాబితా సెప్టెంబర్ 6న విడుదల కానుంది. అదేవిధంగా, దాద్రా నగర్ హవేలీ, దామన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతాల్లో జూన్ 4 నుంచి జూలై 3 వరకు బీఎల్?ఓలు ఇంటింటిటిక వెళ్లి పరిశీలించున్నారు. అనంతరం ఓటర్ల తుది జాబితాను సెప్టెంబర్ 11న ప్రకటించనున్నారు. ఉత్తరాఖండ్‌లో జూన్ 8 నుంచి జులై 7 వరకు దీూాల పరిశీలన జరిగి, సెప్టెంబర్ 15న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నారు.ఆ రాష్ట్రాల్లో బంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, ఉత్తర్?ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, గోవా, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌లలో ూ×= ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. ఇప్పటివరకు జరిగిన తొలి రెండు దశల్లో 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 59 కోట్లకు పైగా ఓటర్ల వివరాలను సేకరించినట్లు ఈసీ పేర్కొంది. ఆ దశల్లో 6.3 లక్షల బీఎల్ఓలు, 9.2 లక్షల బీఎల్?ఏలు పాల్గొన్నట్లు వెల్లడించింది.

## సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

**దిల్లీ:** దిల్లీలోని భారత్ మండపంలో గురువారం ప్రార ంభమైన 2026 బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణలు, ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య అవరోధాలు, సాంకేతికత సవాళ్లు, వాతావరణ మార్పులు ప్రపంచ స్వరూపాన్ని మార్చేస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంక్షోభాల నివారణలో బ్రిక్స్ కూటమి నిర్మాణాత్మకంగా, స్థిరత్వాన్ని అందించే పాత్రను పోషిస్తుందనే ఆశాభావాన్ని జైశంకర్ వ్యక్తం చేశారు. ప్రపంచ, ప్రాంతీయ పరిణామాలపై సమీక్షించుకోవడానికి, ఈ సంక్లిష్ట పరిస్థితుల్లోనూ పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకునే ఆచరణాత్మక మార్గాలను వెతుక్కోవడానికి ఈ సదస్సులో జరిగే చర్చలు అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళనప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సవాళ్లతో పాటు అంచనాలనూ సృష్టిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంధన భద్రత, ఆహార భద్రత, ఎరువుల లభ్యత, ఆరోగ్య వ్యవస్థలు, ఆర్థిక



సహాయం పొందడం వంటి విభాగాల్లో ఏర్పడిన కొత్త సవాళ్లతో అనేక దేశాలు ఆందోళనకు గురవుతున్నాయని ఆయన చెప్పారు. బ్రిక్స్ కూటమి దేశాల ఆర్థిక వృద్ధి కొనసాగాలంటే సప్లై చైన్లలో స్థిరత్వం, మార్కెట్ల వైవిధ్యీకరణ అనే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ రాజకీయ అస్థిరతలు, వాణిజ్య అంతరాయాలతో ఎదుర్కొనేందుకు ఆచరణాత్మక మార్గాలను బ్రిక్స్ దేశాలు కనుగొనాలని భారత విదేశాంగ మంత్రి కోరారు.'శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి'"ఇప్పుడు సైనిక సంఘర్షణలకు పాల్పడుతున్న దేశాలు, శాంతి చర్చలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో శాంతి, భద్రతల పరిరక్షణ జరగాలి. ఇక ఇదే సమయంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై బ్రిక్స్ దేశాలు అన్నింటికీ అమితమైన ఆసక్తి ఉంది. ఉగ్రవాదంపై బ్రిక్స్ కూటమి ఉమ్మడి పోరు జరపాలి. వాతావరణ మార్పులు యావత్ ప్రపంచ దేశాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వాతావరణ మార్పులపై బ్రిక్స్ దేశాల చర్చలు సమానత్వం, విభిన్నమైన బాధ్యతలను కలిగిన ఉమ్మడి సూత్రాలను సమర్థించే దిశగా జరగాలి. ఈ విభాగంలో సుస్థిర అభివృద్ధి భావనను మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. బ్రిక్స్ పురోగతికి సంస్థాగత సంస్కరణలు అత్యవసరం"బ్రిక్స్ కూటమిని సంస్థాగతంగా అభివృద్ధి చేసే అంశంపై ఇప్పుడు చర్చలు ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఈ కూటమి పురోగతికి సంస్థాగతమైన సంస్కరణ లు అత్యవసరం. అధ్యక్ష హోదాలో దీనిపై భాగస్వామ్య దేశాలతో భారత్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. కొత్త సభ్య దేశాల అభిప్రాయాలనూ సేకరిస్తోంది. ఈ కూటమిని మరింత సమ్మిళితంగా, సహకార భావనతో కూడినదిగా మార్చడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత బ్రిక్స్ యంత్రాంగాలను సమీక్షించి, అప్‌డేట్ చేస్తోంది. బ్రిక్స్ కూటమి సాఫీగా ముందుకు సాగాలంటే సభ్యదేశాలు వివిధ ముఖ్యమైన అంశాలపై ఏకాభిప్రాయాన్ని వచ్చి, వాటికి కట్టుబడి ఉండటం అత్యవసరం" అని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.'టెర్రరిజంపై అస్సలు కనికరం చూపవద్దు'మరోవైపు, ఉగ్రవాదంపై కూడా జైశంకర్? తీవ్రంగా స్పందించారు. టెర్రరిజంపై అస్సలు కనికరం చూపవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాద నివారణకై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లాంటి అంతర్జాతీయ సంస్థల్లో త్వరగా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ శాంతి, స్థిరత్వానికి ఉగ్రవాదమే పెద్ద ముప్పు అని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం ఒక నిరంతర ముప్పుగా మిగిలి ఉంది. అది ఏ రూపంలో ఉన్నా దాన్ని అస్సలు సమర్థించలేం" అని ఆయన చెప్పారు.

## భారత వాణిజ్య నౌకపై ఒమన్ తీరంలో దాడిని ఖండించిన కేంద్రం

**దిల్లీ:** ఒమన్ తీరంలో భారత వాణిజ్య నౌకపై బుధవారం దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిని తాజాగా కేంద్ర ప్రభుత్వం ఖండించింది. ఈ దాడిని ఖండిస్తూ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దాడి ఎంతమాత్రం అంగీకరించదగినది కాదని వ్యాఖ్యానించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడిని ఖండిస్తున్నామని తెలిపింది.ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి రణధీర్ జైశ్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. వాణిజ్య నౌకలపై దాడి చేస్తూ, సాధారణ ప్రజల్ని ప్రమాదంలోకి నెట్టడాన్ని భారత్ ఖండిస్తోందన్నారు. వాణిజ్య స్వేచ్ఛకు, నావిగేషన్‌కు ఆటంకం కలిగించే చర్యలను నివారించాలని సూచించారు. ఈ ఘటనలో నౌకలోని భారత సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నట్లు రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. భారత నౌకపై దాడి తర్వాత వెంటనే స్పందించి, భద్రత కల్పించిన ఒమన్ అధికారులకు ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపింది. అయితే, ఈ దాడికి పాల్పడింది ఎవరూ



అనే విషయాన్ని భారత్ మాత్రం వెల్లడించలేదు.అంతకుముందు ఇదే అంశంపై యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ (యూకేఎంటీఓ) సంస్థ స్పందించింది. సముద్ర తీరంలో ఒక దాడి జరిగినట్లు వెల్లడించింది. ఒక నౌకను స్వాధీనం చేసుకున్నట్లు కూడా తెలిపింది. గల్ఫ్, ఒమన్ తీరంలో ఇటీవల తరచూ దాడులు జరుగుతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. పలు నౌకలపై దాడి చేస్తుండటంతోపాటు, చమురు క్షేత్రాలపైనా దాడులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో నౌకల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు.. పలువురు కార్మికులు మృతి



**భోపాల్, మే 14:** మధ్యప్రదేశ్ దేవాస్ జిల్లాలో ఘోర విషాదం జరిగింది. జిల్లాలో టోంక్ కాలాన్ ప్రాంతంలో బాణాసంచా తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందగానే జిల్లా ఉన్నతాధికారులతోపాటు పోలీసులు బాణాంసంచా తయారీ కర్మాగారం వద్దకు చేరుకున్నారు.స్థానికుల సహాయంతో క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భారీ శబ్ధంతో ఈ పేలుడు సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ పేలుడు దాటికి పరిసర ప్రాంతాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.

## దిల్లీ బ్లాస్ట్ కేసు- 7,500 పేజీలతో ఛార్జిషీట్- 10మంది నిందితులపై ఆరోపణలు

: దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు(మృతి) సహా 10 మందికి అల్‌ఖైదాతో సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ తేల్చింది. ఈ ఘటనలో జిహాదీ కుట్రకోణం ఉన్నట్లు తెలిపింది. అందుకు సంబంధించి ఫోరెన్సిక్, సాంకేతిక ఆధారాలు లభ్యమైనట్లు పేర్కొంది. ఈ మేరకు పటియాలా హౌజ్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 7,500 పేజీల ఛార్జిషీటు సమర్పించింది.ఆరు రాష్ట్రాల్లో విస్తృత దర్యాప్తు జమ్ముకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదే శ్, మహారాష్ట్ర, గుజరాత్, దిల్లీ ప్రాంతాల్లో విస్తృతంగా దర్యాప్తు నిర్వహించినట్లు ఎన్ఐఏ తెలిపింది. 588మంది వాంగ్మూలాలు నమోదు చేసింది. 395కుపైగా పత్రాలు, 200కుపైగా సాక్ష్యాలు సేకరించినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ హై-ఇంటెన్సిటీ వాహన ఆధారిత ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (వీబీఐఈడీ) పేలుడుతో భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు వెల్లడించింది. ప్రధాన నిందితుడు ఉమర్ ఉన్ నబీ (మృతి) సహా మొత్తం 10 మంది అల్-ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ (ఏక్యూఐఎస్) అనుబంధ సంస్థ అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (ఏజీయూహెచ్)తో సంబంధాలు కలిగి ఉన్నారు. ఏక్యూఐఎస్ మరియు దాని అనుబంధ సంస్థలను కేంద్ర హోంశాఖ 2018 జూన్‌లో ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించినట్లు ఎన్ఐఏ గుర్తుచేసింది. ఈ కేసులో యూఏ(పీ)ఏ చట్టం-1967,




భారతీయ న్యాయ సంహిత-2023, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1908, ఆర్మ్స్ యాక్ట్-1959, ప్రజా ఆస్తుల నష్టం నివారణ చట్టం-194 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ తెలిపింది.ఆపరేషన్ హెవెన్లీ హింద్ కుట్‌సాంకేతిక, ఫోరెన్సిక్ దర్యాప్తు ద్వారా భారీ జిహాదీ కుట్రను ఛేదించినట్లు ఎన్ఐఏ పేర్కొంది. కొందరు వైద్య వృత్తిలో ఉన్న నిందితులు కూడా ఏక్యూఐఎస్/ఏజీయూహెచ్ సిద్ధాంతాలకు ప్రభావితమై ఈ దాడికి పాల్పడ్డారని తెలిపింది. 2022లో శ్రీనగర్‌లో జరిగిన రహస్య సమావేశంలో తుర్కియే మార్గంగా ఆఫ్ఘనిస్థాన్‌కు వెళ్లే ప్రయత్నం విఫలమైన తర్వాత నిందితులు ఏజీయూహెచ్ ఇంటిరిమ్ పేరిట సంస్థను పునర్వ్యవస్థీకరించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడిన భారత ప్రభుత్వాన్ని కూల్చివేసి షరియా పాలనను అమలు చేయాలనే లక్ష్యంతో ఆపరేషన్ హెవెన్లీ హింద్ ప్రారంభించినట్లు ఎన్ఐఏ వెల్లడించింది.

# సాయిబాబాను ఎందుకు పూజించాలి? సచ్చరిత్రలో చెప్పిన ఆధ్యాత్మిక రహస్యం ఇదే!




దైవం మానుష రూపంలో వెలసిన అవతారమే సద్గురు సాయినాథుడు. ఎందరో అవతార పురుషులు ఈ భూమిపై అవతరించి జ్ఞానబోధ చేసి తమ మహిమల ద్వారా భగవంతుని దర్శింపజేసి తరించారు. అలాంటి అవతార పురుషుల్లో శిర్డీ సాయినాథుడు కూడా ఒకరు. గురు దత్తాత్రేయ స్వామి అవతారంగా ఈ భూమిపై అవతరించిన శిర్డీ సాయినాథుని మహిమలు అన్నీ ఇన్నీ కావు. గురువారం సాయిబాబాను పూజించడానికి పవిత్రమైన రోజని సాయి సచ్చరిత్రలో వివరించి ఉంది.

**ఆధ్యాత్మిక గురువు**

శిర్డీలో వెలసిన సాయినాథుడు మానవాళికి దిశానిర్దేశం చేసిన ఆధ్యాత్మిక గురువుగా పూజలందుకున్నాడు. అన్ని మతాలు ఒకటేనని, ప్రతి మతం కొలిచే దైవం రూపం వేరైనా పరమాత్మ ఒక్కడేనని ప్రబోధించాడు. శిర్డీ సాయి బోధించి, ప్రచారం చేసిన సిద్ధాంతాలు, ఆశయాలు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా అనేక సాయిబాబా ఆలయాల స్థాపనకు దారితీశాయి. విశేషమేమిటంటే సాయినాథుని భక్తులలో అన్ని మతాల వాళ్లు ఉంటారు. 'సబ్ కా మాలిక్ ఏ హై' అనే నినాదంతో అందరికీ ఆరాధ్య దైవంగా మారిన శిర్డీ సాయిబాబాను పూజించడానికి గురువారమే ఎందుకు సాయిబ-బాకు, గురువారంకు మధ్య ఉన్న సంబంధం ఏంటి? అనే విషయాలు తెలుసుకుందాం.

**గురువుల 'వరం' – గురువారం**

దేవగురువు బృహస్పతి వరాలను కురిపించే వారం గురువారం. సాయిబాబాను ప్రతిరోజూ పూజించగలిగినప్పటికీ, ఆయనను పూజించడానికి గురువారం అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. దీని వెనుక ఉన్న కారణమేంటో చూద్దాం. హిందూ పురాణాల ప్రకారం దేవగురువు బృహస్పతికి గురువారం ప్రీతికరమైన రోజు. నిజానికి గురువారం జ్ఞానం, శ్రేయస్సు, సానుకూల శక్తితో ముడిపడి ఉంటుంది. సాయిబాబా ప్రజలకు ప్రేమ, కరుణ, సేవ అనే సందేశాన్ని వ్యాప్తి చేసినందున, ఆయనను కూడా ఆధ్యాత్మిక గురువుగా పరిగణిస్తారు. అందువల్లనే గురువారం సాయినాథుని పూజించడానికి ఉత్తమమైన రోజుగా భావిస్తారు.

**శిర్డీలో గురువారం మరీ ప్రత్యేకం!**

శిర్డీలో ప్రతి గురువారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. సాయిబాబా పల్లకి ఉత్సవం కూడా గురువారం రోజు మాత్రమే జరుగుతుంది. ప్రతి గురువారం వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ పల్లకీ ఉత్సవం ద్వారకామాయి వద్ద ప్రారంభమై సాయి సమాధి ఆలయం వద్ద ముగుస్తుంది. సాయిబాబా భక్తులు భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తుండగా, పూలతో అలంకరించిన పల్లకీలో సాయిబాబా విగ్రహాన్ని మోసుకెళ్లే ఈ మహత్తర ఊరేగింపుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ పల్లకీ యాత్ర సాయిబాబా పట్ల ఉన్న భక్తికి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది.

గురువారం సాయిబాబాను ఎలా పూజించాలి? ప్రతి గురువారం సాయినాథుని పూజించడం వలన చేపట్టిన పనుల్లో సానుకూలత పెరుగుతుందని విశ్వాసం. గురువారం రోజు సాయిబాబాను పూజించే వారు ఉపవాసం చేయాల్సిన అవసరం లేదు. అసలు సాయిబాబా తన భక్తులు ఉపవాసం చేయవద్దని అనేక సందర్భాలలో చెప్పినట్లుగా సాయి సచ్చరిత్రలో వివరించి ఉంది. అయితే సాయిబాబా పూజ పూర్తయ్యే వరు ఏమి తినకుండా ఉంటే చాలు.

**సాయిబాబా పూజా విధానం**

గురువారం రోజు ఉదయాన్నే తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. గురువారం గురు గ్రహ అనుకూలత కలిగించే పసుపు రంగు కానీ, లేత రంగు దుస్తులు ధరించడం మంచిది. ఇంట్లోనే పూజ చేసుకునే వారు సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ముందు దీపం వెలిగించాలి. సాయిబాబాకు పసుపు రంగు పువ్వులను సమర్పించాలి. సాయి అష్టోత్తరాన్ని భక్తిశ్రద్ధలతో పఠించాలి. సాయి సచ్చరిత్రలో ఏదైనా ఒక అధ్యాయం చదువుకుంటే మంచిది. చివరలో సాయి చాలీసా పఠించాలి. అనంతరం బాబా వారికి సాత్వికమైన ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించాలి. పళ్లు, కొబ్బరికాయ, కలకండ, అటుకులు, బూందీ లడ్డులు, నిమ్మకాయ పులిహోర వంటి నైవేద్యాలు సాయికి ప్రీతికరం.

**సాయి హారతులు**

అనంతరం కర్పూర నీరాజనం ఇస్తూ సాయి హారతులు పాడుకోవాలి. పూజ పూర్తయ్యాక సాయికి నైవేద్యం పెట్టిన ప్రసాదాలు నలుగురికి పంచి పెట్టాలి. అనంతరం ఉపవాసాన్ని విరమించవచ్చు. ఈ విధంగా ఒక నియమం ప్రకారం 5,ర్డీలో ప్రతి గురువారం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. సాయిబాబా పల్లకి ఉత్సవం కూడా గురువారం రోజు మాత్రమే జరుగుతుంది. ప్రతి గురువారం వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ పల్లకీ ఉత్సవం ద్వారకామాయి వద్ద ప్రారంభమై సాయి సమాధి ఆలయం వద్ద ముగుస్తుంది. సాయిబాబా భక్తులు భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తుండగా, పూలతో అలంకరించిన పల్లకీలో సాయిబాబా విగ్రహాన్ని మోసుకెళ్లే ఈ మహత్తర ఊరేగింపుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఈ పల్లకీ యాత్ర సాయిబాబా పట్ల ఉన్న భక్తికి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది.గురువారం సాయిబాబాను ఎలా పూజించాలి?ప్రతి గురువారం సాయినాథుని పూజించడం వలన చేపట్టిన పనుల్లో సానుకూలత పెరుగుతుందని విశ్వాసం. గురువారం రోజు సాయిబాబాను పూజించే వారు ఉపవాసం చేయాల్సిన అవసరం లేదు. అసలు సాయిబాబా 9, 11 గురువారాలు సాయిబాబాను పూజిస్తే క్లిష్టమైన కార్యాలు కూడా సులభంగా నెరవేరుతాయని విశ్వాసం.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మంగళవారం వచ్చిన సంకష్ట చవితి మహాశుభం- ఈ విధంగా వ్రతం చేస్తే కోరికలు నెరవేరుతాయ్!



కలియుగంలోనే శ్రీనివాసుడి అవతారమెందుకు? మూడు ప్రధాన కారణాలు ఇవేనా?కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు సాక్షాత్తు వైకుంఠవాసుడైన శ్రీమన్నారాయణుడే అని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ మహావిష్ణువు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఒక్కో యుగంలో ఒక్కో అవతారాన్ని స్వీకరిస్తాడు. కలియుగంలో శ్రీ మహావిష్ణువు శ్రీనివాసునిగా ఇలపై వెలియడానికి కొన్ని దైవ సంబంధిత కారణాలున్నాయని పురాణాలు చెబుతున్నాయి. ఆ కారణాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**మొదటి కారణం**

నిరంతరం నారాయణ స్మరణతో తరించే నారద మహర్షి ఒకనాడు వైకుంఠానికి వెళ్లి శ్రీ మహావిష్ణువుకి నమస్కరించి "ప్రభూ! కలియుగంలో మానవుల ఆయుర్దాయం చాలా స్వల్పం. అయినా కూడా వారు ప్రాపంచిక విషయాలపై మక్కువతో భగవంతుని నామ స్మరణను విస్మరిస్తున్నారు. వారిని ఉద్ధరించే తరుణోపాయమే లేదా?" అని ప్రశ్నించాడంట! అప్పుడు నారాయణుడు నారదునితో "ఓ మునీంద్రా! కలియుగంలో నేను శేషాచలం శ్రీనివాసునిగా అవతరించబోతున్నాను.

మానవులు నా కొండకు ఒక్కసారి వచ్చి నన్ను దర్శించి నాకు తల నీలాలు సమర్పిస్తే చాలు వారి పాపాలన్నీ పటాపంచలవుతాయి. అంతేకాదు నా సన్నిధిలో ఒక్క ఆర్జిత సేవ చేసినా అశ్వమేథ యాగం చేసినంత పుణ్యం వారికి కలిగేలా అనుగ్రహిస్తాను. పాపభారం అధికంగా ఉండే కలియుగంలో నా భక్తుల కోసం నేను శ్రీనివాసునిగా అవతరంచి వారిని ఉద్ధరిస్తాను" అని శ్రీనివాసుడు నారద మహర్షికి తెలిపాడు. అన్నట్లుగానే శ్రీనివాసునిగా అవతరించి భక్తుల పాపాలు పోగొడుతున్నాడు. నారాయణుడు శ్రీనివాసునిగా వెలియడానికి ఇది మొదటి, ముఖ్యమైన కారణం.

**రెండవ కారణం**

ద్వాపర యుగంలో శ్రీమహావిష్ణువు ధరించిన అవతారం శ్రీకృష్ణావతారం. నిజానికి కన్నయ్యను కన్నది దేవకీదేవి అయినా పెంచింది మాత్రం యశోదమ్మ! భగవంతుడైన చిన్ని కృష్ణుని పెంచే అదృష్టం యశోదమ్మకు కలిగింది. ఈ లోకంలో యశోదమ్మ వంటి అదృష్టవంతురాలు వేరొకరు లేరు. యశోదమ్మ కోరకుండానే శ్రీ కృష్ణ పరమాత్మ ఆమెకు రెండు మూడు సార్లు విశ్వరూప దర్శనభాగ్యం కలిగించాడు. చిన్ని కృష్ణుడి బాల్య క్రీడలతో మురిసిపోయిన యశోదమ్మకు శ్రీకృష్ణుని కళ్యాణాన్ని చూడాలన్న కోరిక మాత్రం తీరలేదు. ఆ విషయమై యశోదమ్మ చింతిస్తుండగా శ్రీకృష్ణుడు తన తల్లి యశోదతో తాను కలియుగంలో వేంకటేశ్వరునిగా అవతరిస్తానని, ఆ సమయంలో యశోద వకుళమాతగా తన కళ్యాణాన్ని జరిపించే భాగ్యాన్ని పొందవచ్చునని కృష్ణుడు వాగ్ధానం చేసాడంట! వైకుంఠవాసుడైన శ్రీ మహా విష్ణువు శ్రీనివాసునిగా అవతరించడానికి ఇది రెండవ కారణం.

**మూడవ కారణం**

శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం త్రేతా యుగానికి ముందే శ్రీ మహాలక్ష్మి వేదవతిగా ఉద్భవించింది. సీతమ్మ దొరికినట్లుగానే, ఈమె కూడా దర్భల మీద దొరికింది. వేదవతికి యుక్త వయసు రాగానే ఆమె తండ్రి వివాహం చేద్దామని సంకల్పించారు. అప్పుడు వేదవతి తాను కలియుగ శ్రీనివాసుని తప్ప వేరొకరిని వివాహమాడనని చెప్పిందట! అత్యంత దుర్లభమైన తన అభీష్టాన్ని సిద్ధింపజేసుకోవడానికి వేదవతి హిమాలయాలకు వెళ్లి తపస్సు చేయసాగింది.

**రావణాసురునికి వేదవతి శాపం**

తపస్సు చేసుకుంటున్న వేదవతిని కామించిన రావణాసురుడు ఆమెను ఎత్తుకు పోవడానికి ప్రయత్నిస్తే అప్పుడు వేదవతి 'ఒక స్త్రీ కారణంగానే నీవు అంతమవుతావని శపించి అగ్నిలో దూకి ఆత్మార్పణ చేసుకుంటుంది. ఆ సమయంలో అగ్నిహోత్రుడు ఆమెను కాపాడి, కూతురిగా స్వీకరించాడు. కొన్ని రోజుల తర్వాత రావణుడు సీతమ్మని ఎత్తుకు పోతుండగా అగ్నిహోత్రుడు ఎదురై 'నీ రథంలో ఉన్నది నిజం సీత కాదు అసలు సీత నా వద్ద ఉందని' చెబుతాడు. అప్పుడు రావణాసురుడు సంతోషించి నిజం సీతను అగ్నిదేవునికి అప్పగించి వేదవతిని తనతో లంకకు తీసుకెళ్తాడు.

**పద్మావతిగా శ్రీనివాసుని చేరిన వేదవతి**

రామరావణ యుద్ధం ముగిసిన తర్వాత అగ్నిదేవుడు నిజం సీతను శ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు రామునితో 'నీవు లంకలో రావణాసురుని చెర నుంచి కాపాడిన వేదవతిని కూడా భార్యగా స్వీకరించమని' అడుగుతాడు. అప్పుడు శ్రీరాముడు ఈ యుగంలో నేను ఏకపత్నీ వ్రతుడను. కలియుగంలో నేను వేంకటేశ్వర స్వామిగా భువిపై అవతరించినప్పుడు పద్మావతిగా ఆకాశ రాజుకు లభించిన వేదవతిని పెండ్లాడుతాను" అని మాట ఇస్తాడు. అగ్ని సాక్షిగా అగ్నిదేవునికి ఇచ్చిన మాట ప్రకారం శ్రీ మహా విష్ణువు శ్రీనివాసునిగా అవతరించాడు. ఇలా నిజం సీతను శ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు రామునితో 'నీవు లంకలో రావణాసురుని చెర నుంచి కాపాడిన వేదవతిని కూడా భార్యగా స్వీకరించమని' అడుగుతాడు. అప్పుడు శ్రీరాముడు ఈ యుగంలో నేను ఏకపత్నీ వ్రతుడను. కలియుగశ్రీరామునికి అప్పగిస్తాడు. అప్పుడు అగ్నిదేవుడు ంలో నేను వేంకటేశ్వర స్వామిగా భువిపై అవతరించినప్పుడు పద్మావతిగా ఆకాశ రాజుకు లభించిన వేదవతిని పెండ్లాడుతాను"ఈ మూడు కారణాల వలన వైకుంఠనాథుడు శ్రీనివాసునిగా భువిపై అవతరించి భక్తులను అనుగ్రహిస్తున్నాడు.

**ఓం నమో వేంకటేశాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.


# మారుతి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీ లాంఛ్: రూ.20 వేలకే 18 యాక్ససరీలు



స్వదేశీ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి, తన 'మారుతి సుజుకి ఈకో' (జువషీ) శ్రేణిని సరికొత్త 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీతో అప్‌డేట్ చేసింది. వాహనంలో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయకుండానే, ఈ ప్యాకేజీ ద్వారా ఈ వ్యాన్‌కు మరింత ఆకర్షణీయమైన రూపాన్ని కల్పించింది. ఈ కొత్త యాక్సెసరీల ప్యాకేజీ, మారుతి సుజుకి ఈకో 5-సీట్ల ూజ, 5-సీట్ల ూజ జచీ+ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. ప్రామాణిక () వాహన ధర కంటే అదనంగా రూ. 20,000 చెల్లించడం ద్వారా దీనిని పొందవచ్చు. ఈ ప్యాకేజీ అసలు విలువ రూ. 37,000 అని కంపెనీ పేర్కొంది. అయితే దీనిని ప్రస్తుతం రూ. 19,999 ప్రత్యేక ధరకే విక్రయిస్తున్నట్లు తెలిపింది.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీలో ఏం ఉన్నాయి?: మారుతి ఈకో వాహనంలో కాస్తంత ప్రీమియం రూపాన్ని ఆశించే కొనుగోలుదారుల కోసం ఈ 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీని రూపొందించారు. ఇందులో కారు బాహ్య (), అంతర్గత () భాగాలకు సంబంధించిన మొత్తం 18 ఉపకరణాలు () ఉన్నాయి. బాహ్య భాగం కోసం, ఈ ప్యాకేజీలో రియర్ స్పాయిలర్, గార్నిష్‌లతో కూడిన ఫాగ్ ల్యాంప్?లు, వీల్ కవర్లు, డోర్ వైజర్‌లు, మడ్ ఫ్లాప్‌లు క్రోమ్ బ్యాడ్జింగ్ వంటి ఎలిమెంట్లు ఉన్నాయి.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీలోని క్యాబిన్ ఉపకరణాలు: క్యాబిన్ విషయానికి వస్తే, మారుతి ఈ వాహనానికి సీటు కవర్లతో పాటు ఒక ఇంటీరియర్ స్టైలింగ్ కిట్‌ను కూడా జోడించింది. ఈ ప్యాకేజీతో పాటు, బాడీ రంగులోనే ఉండే బంపర్లను కూడా అందిస్తోంది. ఇది మెటాలిక్ గ్లిస్టనింగ్ గ్రే (మెటాలిక్ బ్రిస్క్ బ్లూ ( రంగులలో లభిస్తుంది.మారుతి సుజుకి ఈకో స్టార్ ఎడిషన్ ప్యాకేజీ ధరలు: ఈ కొత్త ప్యాకేజీ ధర, సాధారణ మారుతి ఈకో ధర కంటే కాస్త ఎక్కువగా ఉంది. దీని 5-సీట్ల ూజ వేరియంట్ ధర రూ. 5.54 లక్షలు (ఎక్స్-షోరూమ్) కాగా, 5-సీట్ల ూజ జచీ+ వెర్షన్ ధర రూ. 6.36 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ స్టార్ ఎడిషన్ ఎంపిక చేసిన మారుతి సుజుకి రీనా ఉల ద్వారా విక్రయించే అవకాశం ఉంది.

మారుతి సుజుకి ఈకో ఇంజిన్: ఈ ప్యాకేజీ కింద, సుజుకి ఈకోలో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయలేదు. ఇప్పుడు ఈకో అదే 1.2-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను వినియోగిస్తుంది. ఇది 81 ఎప్త్రజూ శక్తిని, 105 టార్క్‌ను అందిస్తుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ గేర్‌బాక్స్?తో వస్తుంది.అంతేకాకుండా, ఈ ఇంజిన్ వేరియంట్‌లో కూడా లభిస్తుంది. పై నడుస్తున్నప్పుడు ఈ ఇంజిన్ 70.67 ఎప్త్రజూ పవర్, 95 చీటార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీన్ని బట్టి చూస్తే, మారుతి ఈకో 'స్టార్ ఎడిషన్' ప్యాకేజీ ప్రధానంగా లుక్, యాక్ససరీలపైనే దృష్టి సారిస్తుందని అర్థమవుతుంది.మారుతి సుజుకి ఈకో భారత్‌లో సుజుకి అత్యంత మన్నికైన యుటిలిటీ వాహనాల్లో ఒకటిగా కొనసాగుతోంది. సింపుల్ లేఅవుట్, ప్రాక్టికల్ క్యాబిన్, తక్కువ రన్నింగ్ కాస్ట్ ఇమేజ్ కారణంగా కమర్షియల్ యూజర్లతో పాటు కొందరు ప్రైవేట్ కొనుగోలుదారులకు కూడా ఇష్టమైనదిగా కొనసాగుతోంది.

# అపరాధ భావం'తో బాధపడుతున్నారా? - అతిగా ఆలోచించొద్దంటున్న నిపుణులు!



కొన్నిసార్లు కారణం ఉన్నా, లేకపోయినా మన కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్?పై కోప్పడుతుంటాం. వారిని మాటలతో, చేతలతో బాధపెట్టిన పరిస్థితులూ ఉంటాయి. అయితే, ఆ టైంలో 'నేను చేసేది సరైందే' అనిపించినా, కొంత సమయం గడిచిన తర్వాత 'నేను అలా ప్రవర్తించకుండా ఉండాల్సింది' అని పదేపదే అనుకుంటుంటాం. తప్పు చేశామనే అపరాధ భావం మనల్ని పట్టి పీడిస్తుంటుంది. పోనీ వారి దగ్గరకు వెళ్లి సారీ అడుగుదామంటే మనసొప్పదు. ఇలా బాధపడటం వల్ల మన మనసూ కుదుటపడదట. అందుకే, ఈ అపరాధ భావన నుంచి బయటపడి తిరిగి మామూలుగా మారడానికి నిపుణులు కొన్ని సలహాలు సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పొరపాటు జరగకుండా : చాలామంది ఏదైనా పొరపాటు చేసినప్పుడో లేదా వివిధ కారణాల వల్ల ఇతరులపై కోపం ప్రదర్శించినప్పుడో తప్పు చేశామనే భావనతో ఉంటారు. అయితే, ఇలా బాధపడే ముందు, అసలు మనం చేసింది తప్పా? ఒప్పా? అని ప్రశాంతంగా ఆలోచించుకోమంటున్నారు నిపుణులు. కొన్నిసార్లు మనపై మనం నియంత్రణ కోల్పోతూ ఉంటామట. మరి కొన్ని సందర్భాల్లో మనకు తెలియకుండానే పొరపాటు జరగవచ్చు. కాబట్టి, జరిగిన సంఘటనను ఓ సారి గుర్తు చేసుకోవాలి. దీనివల్ల పొరపాటు ఎక్కడ చేశామో అర్థం అవుతుంది. మళ్లీ అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. తద్వారా మనలో ఉన్న అపరాధ భావన తొలగిపోతుంది. రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం అందంగా మెరిసిపోతుందట!

పదేపదే తలచుకోవద్దు : ఏదైనా పొరపాటు జరిగినప్పుడు చాలామంది దాన్ని పదేపదే తలుచుకుంటూ బాధపడుతుంటారు. కొన్నిసార్లైతే జరిగింది చిన్న సంఘటనే అయినా, దాని వల్ల పెద్దగా నష్టమేమీ జరగకపోయినా, చేసిన తప్పునే మళ్లీమళ్లీ తలచుకుంటూ బాధపడిపోతుంటారు. అయితే, చిన్న విషయాలకు కూడా ఇలా అతిగా ఆలోచించడం వల్ల మనసు తప్పు చేశామనే భావనతో నిండిపోయి, మానసిక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్త పడడం మంచిదని చెబుతున్నారు.క్షమాపణ కోరండి : కొన్నిసార్లు అకారణంగా ఎవరినైనా నిందించినా వారి కంటే మనమే ఎక్కువగా బాధపడుతూ ఉంటాం. కానీ, వారి ముందు ఆ భావాలను బయపెట్టలేం. అందుకే, వారి ముందుకు వెళ్లడానికి కూడా ధైర్యం చేయలేం. మరి కొంతమందైతే కేవలం వారితోనే కాకుండా వారికి సంబంధించిన వారితోనూ స్నేహపూర్వకంగా ఉండలేరు. దీంతో అనవసరంగా దూషించామనే భావన ఇంకా ఎక్కువైపోతుంది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు వెంటనే ఆ భారాన్ని దించేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. దీనికోసం మీరు ఎవరిని దూషించారో వారి దగ్గరకు వెళ్లి సారీ అడగండి. అసలు ఎలాంటి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చిందో వారికి వివరించండి. అలాగే, జరిగిన సంఘటనను మళ్లీ చేయనని వారికి హామీ ఇవ్వండి. అప్పుడు పెద్ద మనసుతో వారే మిమ్మల్ని మన్నించేస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ మనసు కూడా తేలికపడుతుందని వివరిస్తున్నారు.

# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !

అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ మోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబరా ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్ల రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం




నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చుంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్ధనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్ధనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్దరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్లర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

---

# చంద్రబాబు బాటలో ఎపి మంత్రులు

**• కాన్వాయ్‌లో కార్లు తగ్గించుకున్న అమాత్యులు**

**అమరావతి,మే14:** అంతర్జాతీయ చమురు సంక్షోభం నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన పొదుపు సూత్రాలను ఏపీ మంత్రులు పాటిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తరహాలోనే మంత్రులు కాన్వాయ్‌ను కుదించుకుంటున్నారు. ఈరోజు(గురువారం) ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం లేకుండా విందుకు వచ్చారు. అలాగే మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారథి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు.. ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. మంత్రి నారాయణ కూడా కాన్వాయ్‌ను కుదించుకున్నారు. గతంలో మంత్రి నారాయణ కారుతో పాటు కాన్వాయ్‌లో మరో నాలుగు వాహనాలు ఉండేవి. ప్రస్తుతం వాహన శ్రేణిలోని రెండు వాహనాలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నేటి నుంచి మంత్రి నారాయణ కాన్వాయ్ 50 శాతం తగ్గగా.. కేవలం రెండు వాహనాలతోనే సీఎం క్యాంపు ఆఫీసుకు మంత్రి చేరుకున్నారు. సీఎం చంద్రబాబు వాహనశ్రేణిని తొమ్మిది వాహనాల నుంచి నాలుగుకు కుదించారు. సీఎం వాహనాలు 50 శాతం కుదించడంతో ఆయన భద్రత చూసే ఎన్ఎస్‌జీ కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఇకపై ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ.. సీఎం కాన్వాయ్‌లో బస్సులోనే వెనుక వెళ్లనుంది. మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్ సగానికి కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీఆర్‌పీఎఫ్ భద్రత ఉండటంతో లోకేశ్ కాన్వాయ్‌లో మొత్తం నాలుగు వాహనాలు ఉండగా... వాహనాలు కుదించడంతో ఇక కాన్వాయ్‌లో రెండు వాహనాలు ఉండనున్నాయి. దీన్ని నేటి నుంచే అమలు చేయాలని నిర్ణయించారు.

# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు


**• తనకుమంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు • ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అధ్బుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు.ఇక ఈ సమావేశాల ప్రారంభంలో



చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

# 'నీట'ముంచారు




విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్(ఎన్‌ఈఈటి) పరీక్షపత్రం లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. "ఒకే పరీక్ష-ఒకే దేశం-ఒకే మెరిట్" అంటూ కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసిన విధానం చివరకు ఇరవై రెండు లక్షల మంది భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టింది. ఈ కుంభకోణంలో అత్యంత ఆందోళనకర అంశం పేపర్ లీక్ కంటే, దానిపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి. కేంద్రీకృత విధానాన్ని బలవంతంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేసిన సర్కార్, భద్రతా ప్రమాణాలు, పారదర్శకత, పరీక్షా నిర్వహణలో కనీస బాధ్యతను కూడా నిలబెట్టుకోలేక పోయింది. లీకేజీలపై ముందస్తు హెచ్చరికలు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం అత్యంత బాధ్యతారాహిత్యం. ఘటన తర్వాత కూడా స్పష్టమైన సమాధానాలివ్వక పోవడం, దీన్నిసాధారణ వైఫల్యం లా చూపించడం, సమస్య తీవ్రతను తగ్గించి చూపే ప్రయత్నం చేయడం శోచనీయం. ఈ వ్యవహారంపై కేంద్ర విద్యామంత్రులు గానీ, ప్రధానిగానీ ఇప్పటివరకు స్పందించలేదు.వైద్య విద్యలో ప్రవేశం కోసం మే 3న జరిగిన నీట్ పరీక్ష వెనక విద్యార్థుల సంవత్సరాల శ్రమ దాగుంది. ఎన్నో నిద్రలేని రాత్రులు, వారి మీద తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు, కుటుంబాల త్యాగాలు ఉన్నాయి. కానీ, ఈ శ్రమంతా ఒక్కరోజులోనే బూడిదలో పోసిన పన్నీరు అయింది. ప్రశ్నపత్రాల లీకేజీ, అక్రమాల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) మాత్రం ప్రవేశ పరీక్షను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. పరీక్ష వ్యవస్థ పేపర్‌లీక్‌ల మాఫియాల చేతిలో బందీ అయితే ప్రభుత్వం ఏం చేస్తున్నదనేదే ఇక్కడ ప్రశ్న. అసలు అధికార యంత్రాంగం పర్యవేక్షణ ఉందా ఇదే కాదు, గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు సాధారణ వార్తలుగా మారిపోయాయి. నీట్-యూజీ 2024లో బీహార్‌లో జరిగిన లీక్ కేసులో విద్యార్థులు, మధ్యవర్తులు, కోచింగ్ మాఫియాలు, అధికార యంత్రాంగంతో సంబంధాలున్న వ్యక్తులు అరెస్టయ్యారు. సీబీఐ దర్యాప్తులో అంతర్రాష్ట్ర ముఠాలు పనిచేసినట్లు బయటపడింది. తాజాగా రాజస్థాన్ ఘటనలో బీజేపీకి సంబంధికుడిని నిందితుడిగా అరెస్టు చేశారు.ఇక్కడ మరో ముఖ్యమైన అంశం. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచే ఇలాంటి లీక్ వ్యవహారాలు వెలుగులోకి వస్తున్నాయి. బీహార్, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో పరీక్షా మాఫియాలు రాజకీయ ఆశ్రయం లేకుండా ఇంత పెద్ద స్థాయిలో పనిచేయలేవు! పలు దర్యాప్తుల్లో అధికార వర్గాలకు దగ్గరగా ఉన్న వ్యక్తుల పేర్లు వినిపించడం యాదృచ్ఛికమేమీ కాదు. ఈ ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పకుండా తప్పించుకోవడం సమంజసం కాదు. ఇందులో మరో విఫలపాత్ర ఎన్‌టిఎది. పరీక్ష నిర్వహణ దీనికి అప్పగించినప్పటి నుంచే పారదర్శకత, విశ్వసనీయతపై అనేక ఆరోపణలు ఎదుర్కొంటోంది.

# వరుస విజయాలతో ఆర్‌సిబి దూకుడు

**శతకంతో మరోమారు చెలరేగిన కోహ్లీ**

**ఒత్తిడిలోనే బాగా అడుతానన్న విరాట్**

**న్యూఢిల్లీ,మే14:** ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూకుడుగా ఆడుతోంది. ఈ క్రమంలో వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తాజాగా కోల్‌కతాపై సూపర్ విక్టరీ సాధించింది. విరాట్ కోహ్లీ 105 పరుగుల అజేయ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. ఐపీఎల్‌లో 9వ సెంచరీని నమోదు చేశాడు. అయితే, తనకు శతకం కంటే మ్యాచ్‌ను ముగించడమే అత్యంత ముఖ్యమైన విషయమని కోహ్లీ తెలిపాడు. ఒత్తిడి వల్ల మనలోని మెరుగైన ఆట బయటకు వస్తుందని అభిప్రాయపడ్డాడు. సెంచరీ తర్వాత పెద్దగా సంబరాలు చేసుకోలేదు. ఈ రెండు పాయింట్లు ఎంత ముఖ్యమో మాకు తెలుసు. జట్టు విజయంలో భాగం కావడం ఎప్పుడూ ఆనందమే. చివరివరకూ క్రీజ్‌లో ఉంటే గెలిచే అవకాశాలు ఎక్కువ. గత రెండు మ్యాచుల్లో పరుగులు చేయలేదు. ఆ వెలితి నన్ను లోలోపల తినేయడం మొదలు పెట్టింది. నేను బాగా ఆడతాను. బంతిని సరిగ్గా కొడతానని నాకు తెలుసు. ఇప్పుడు కూడా నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. ఒత్తిడి ఉండటం సహజమే. కానీ, అది కూడా




మనలోని మెరుగైన ఆటతీరును బయటకు తీసుకొచ్చేందుకు సాయపడుతుంది. నెట్స్‌లోనూ నేను విపరీతంగా సాధన చేస్తా. గత వైఫల్యాలు కూడా మనల్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. ఏం చేయాలనే దానిపై ఓ స్పష్టత వచ్చేలా చేస్తాయని కోహ్లీ తెలిపాడు. ఈ మ్యాచ్‌లో నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. నా ఆటపై నమ్మకం పెట్టుకున్నా. ఎక్కువగా బౌండరీలు కొట్టేందుకు చూశా. ఖాళీల్లో బంతిని పంపా. అలాగే ఎప్పుడు సిక్సులు కొట్టాలనే దానిపైనా స్పష్టతతో ఉన్నా. మ్యాచ్‌లో ఎప్పుడూ వెనకబడిపోకుండా ఉండేందుకు సింగిల్స్, డబుల్స్ పైనా దృష్టిపెట్టా. ఈ విషయాలు నన్ను సంతోషపెట్టాయి. రికార్డులను బ్రేక్ చేయడం సంగతి అటుంచితే.. నాకు ఆడటం ఇష్టం. నా మనసులోని భావం అదే. ఈ స్థాయిలో ఆడడమే ఎంతో గౌరవం. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. క్రికెట్‌పై నాకున్న ప్రేమ అది. మైదానంలోకి దిగితే మనసంతా అక్కడే ఉండిపోతుంది. ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా. దేవుడి దయ వల్ల మంచి ఇన్నింగ్స్ ఆడగలిగా. అందుకు ఎప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటా అని కోహ్లీ వెల్లడించాడు.

# కళాశాల అభివృద్ధి కొరకు పాటుపడతాం

**- ముఖ్య అతిథులుగా హాజరైన బుసిరెడ్డి శంకర్ రెడ్డి, తోటమళ్ళ బాలయోగి**





**భద్రాచలం, మే 14 :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాలుగవ రోజు అధ్యాపకుల అభివృద్ధి మరియు కాలేజ్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ (సీపిడీసీ) సమావేశం, పూర్వ విద్యార్థుల సమావేశం, తల్లిదండ్రుల సమావేశం మరియు జిజ్ఞాస ప్రైజ్ విజేతల అభినందన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. గురువారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూసిరెడ్డి శంకర్ రెడ్డి మరియు తోటమళ్ల బాలయోగి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీపిడీసీ సభ్యులైన బూసిరెడ్డి శంకర్ రెడ్డి మరియు తోటమళ్ల బాలయోగి కళాశాల పట్ల ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధి కోసం వారు చూపిస్తున్న అంకితభావం ప్రశంసనీయమని అన్నారు. అలాగే కళాశాల విద్యార్థులు సాధించిన గోల్డ్ మెడల్స్ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యను కొనసాగించేలా కళాశాల తరఫున పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కవిత్వం చదివిన ప్రథమ సంవత్సరం విద్యార్థిని రమ్యను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆమె ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమావేశంలో కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులను కోరారు. కళాశాల పురోగతికి పూర్వ విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని వక్తలు పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రమశిక్షణ, కళాశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కళాశాల సిబ్బందితో కలిసి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి మరింత మంది విద్యార్థులు కళాశాలలో చేరేలా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా తోటమళ్ల బాలయోగి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించి, విద్యా రంగంలో ఇంకా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంతారావు మరియు వి. కామేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఇంటర్ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్: ఐ టి డి ఎ పివో ,బి రాహుల్

**- తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలలో ప్రథమ సంవత్సరములో ప్రవేశమునకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహణ: ఐటీడీఏ పీవో బి రాహుల్**



**భద్రాచలం, మే 14 :** 2026-27 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనునట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నాడు బాలురకు ఆర్ జె సి దమ్మపేట సీఈసీ గ్రూపు, కిన్నెరసాని డ్యాం సైడ్ సీఈసీ, ఏటి, ఈటి, గుండాల ఎంపీసీ, బైపిసి, సిఇసి, కృష్ణ సాగర్ ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, యు ఆర్ జె సి సింగరేణి ఎంపీసీ, బైపీసీ, తిరుమలాయపాలెం ఎంపీసీ బైపీసీ కోర్సులకు అలాగే ఈ నెల 18న బాలికలకు ఆర్ జె సి భద్రాచలం సీఈసీ, హెచ్ ఇ సి, పిఎస్ టీ టి, ఐ ఎం, సిఎస్, ఏటి, సుదిమళ్ళ ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెఈసి, అంకంపాలెం ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్ఈసి, అన్నపురెడ్డిపల్లి సిఇ సి, హెచ్ ఈ సి, యు ఆర్ జె సి మణుగూరు ఎంపీసీ, బైపీసీ, కొత్తగూడెం ఎంపీసీ ,బైపీసీ, వైరా ఎంపీసీ బైపీసీ, కోర్సులకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఇటీవలే పదవ తరగతి (2025-26 విద్యా సంవత్సరం) పూర్తయిన అభ్యర్థులు తప్పకుండ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 16-05-2026. న ఉదయం 9.00 గంటలకు బాలురకు మరియు తేది: 18-05-2026 న ఉదయం 9.00 గంటలకు బాలికలకు స్పాట్ కౌన్సెల్లింగ్ గిరిజన గురుకుల పాఠశాల(బాలికలు), భద్రాచలం వద్ద స్పాట్ అడ్మిషన్ ప్రక్రియకు హాజరు కాగలరని కోరుతూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# జిల్లా ప్రభుత్వ యంత్రాంగమే దిగివచ్చిన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

**-సర్వేల మీద సర్వేలు..నోటీసుల మీద నోటీసులు జారీ చేసిన పట్టింపు లేని ధోరణిలో ప్రభుత్వ భూ కబ్జాదారుడు**

**-ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని మే 12న నోటీసులు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి**

**-ఇటీవల ఆర్ అండ్ బి మరియు ఎస్సారెస్పీ భూములలో అక్రమ నిర్మాణాలపై సర్వే చేసి మార్కింగ్ ఇచ్చిన అధికారులు**

**-అక్రమ నిర్మాణాలను కూలగొట్టేదేప్పుడో?**

**-అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ సీరియస్ అయిన..మళ్లీ గురువారం అక్రమ నిర్మాణాలను చేపట్టిన భూ కబ్జాదారుడు**

**-జిల్లా అధికారులనే లెక్కచేయని తనంతో చూస్తున్న భూ కబ్జాదారుడికి వెనుక నుండి అండదండలను అందిస్తున్న నాయకుడేవరు**

**-చీకటిమాటున అండదండలందిస్తూ..భూ కబ్జాదారుడి వద్ద భారీగానే ముడుపులు తీసుకున్న ఆ నాయకుడిపై తిరగబడేందుకు ప్రజలు సిద్ధం**



**భూపాలపల్లి జిల్లా:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఇప్పలపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూ కబ్జాదారుడు జిల్లా ప్రభుత్వ యంత్రాంగమే దిగివచ్చిన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాడు. గ్రామస్తులు పలుమార్లు జిల్లా కలెక్టర్, తహసీల్దార్ లకు కలిసి భూ కబ్జాపై వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ..అధికారులు మాత్రం సర్వేల మీద సర్వేలు చేసి..భూ కబ్జాదారుడికి అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని నోటీసుల మీద నోటీసులు జారీ చేసినప్పటికీ..పట్టింపు లేని ధోరణిలో ప్రభుత్వ భూ కబ్జాదారుడు వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని మే 12న పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా ఇటీవల ఆర్ అండ్ బి అధికారులు మరియు ఎస్సారెస్పీ అధికారులు అట్టి భూములలో భూ కబ్జాదారుడు అక్రమ నిర్మాణాలు చేస్తున్నాడని ఫిర్యాదులందగా..సర్వే చేసి మార్కింగ్ ఇచ్చిన అధికారులు..ఇప్పటి వరకు అటువైపు కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటని సంబంధిత అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మార్కింగ్ ఇచ్చిన అధికారులు అక్రమ నిర్మాణాలను కూలగొట్టేది ఎప్పుడని మేధావులు నిలదీస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టరే సీరియస్ అయినప్పటికీ..మళ్లీ యథేచ్ఛగా భూకబ్జాదారుడు గురువారం అక్రమ నిర్మాణాలను చేపట్టాడు. జిల్లా అధికార యంత్రాంగాన్ని లెక్కలేని తనంతో చూస్తున్న భూ కబ్జాదారుడికి వెనుక నుండి అండదండలను అందిస్తున్న ఆ నాయకుడెవరని? చీకటి మాటున భూ కబ్జాదారుడికి అండదండలను అందిస్తూ..భూ కబ్జాకు తోడ్పాటునందిస్తూ..భారీగానే ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలున్న ఆ నాయకుడి చీకటి బాగోతాన్ని బట్టబయలు చేసి, తిరగబడేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికైనా తహసిల్దార్, జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, అదేవిధంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో అక్రమంగా భవన నిర్మాణాలను చేపడుతున్న ప్రభుత్వ భూ కబ్జాదారుడిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు, రైతులు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల గ్రామస్తులంతా ముకుమ్మడిగా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు సిద్ధమవుతున్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌కు తల్లిదండ్రుల సహకారం కీలకం

**- ప్రిన్సిపాల్ మదన్ మోహన్**

**- ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు**




**నాగర్ కర్నూల్ జిమే14 :** ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. వారోత్సవాల భాగంగా నాల్గవ రోజు నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కళాశాల అభివృద్ధికి వారు అందించిన సహకారాన్ని గుర్తిస్తూ శాలువాలు,జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని కోరారు. అలాగే పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకోవడం ద్వారా వారికి మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహమ్మద్ ఇర్ఫాన్ కళాశాల అధ్యాపకులు అంజయ్య,వనిత,ఉమాదేవి,రామకృష్ణ,శైలజ విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో జాతీయ నాయకుల జీవిత చరిత్రలు



**ఉలవపాడు మే 12 :** ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా విద్యార్థులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగు పుస్తకాలు చదివించి అనంతరం పిల్లలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో వారికి 100 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. సమ్మర్ క్యాంప్ నందు పిల్లల ఆనందం చూసి స్పందించి ఉలవపాడు గ్రామ నివాసి శ్రీమతి-ూ. విజయలక్ష్మి రిటైర్డ్ విద్యార్థుల అందరికీ డ్రింక్స్ స్నాక్స్ అందించి పిల్లల ప్రేమకు పాత్రులైనారు. వారికి గ్రంథ పాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియాజేశారు.

ఈరోజు కార్యక్రమానికి మొత్తం లి 41 లి మంది విద్యార్థులు హాజరైనారు

# మండల లెవల్ మీటింగ్,



**ఉలవపాడు మే 12 :** ఉలవపాడు మండలంలో మంగళవారం నాడు మండల లెవెల్ కమిటీని ఏర్పాటు చేసి మీటింగ్ నిర్వహించారు. మండల్ లెవల్ కమిటీ వారికి అందరికీ కూడా కిషోర్ వికాసం బాల బాలురకు వేసవికాలం శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 12 థీమ్స్ గురించి మరలామరొకసారి చర్చించుకున్నాము అలానే రేపు చేయవలసినా రక్తహీనత ఎనీమియాగురించి ఎటువంటి నష్టాలు కలుగుతాయి, పిల్లలందరిలో కూడా ఎటువంటి రక్తహీనత లేకుండా ఎలా చేయాలి ఏంటి అనే ఉద్దేశంతోటి ఈరోజ మండల లెవెల్ టీంలో వాళ్లందరికీ కూడా ఒకసారి మల్ల మననం చేసుకున్నాము అందరు కూడా కిందిస్థాయి వరకు గ్రామం లెవెల్ వరకు ఈ కార్యక్రమాన్ని కూడా సక్రమంగా జరిగేటట్టు చూడాలని కూడా నిర్ణయం తీసుకున్నాము అక్కడే. మండల్ లెవల్ లోనే తర్వాత వచ్చి ఈ మండల్ లెవెల్ లో పాల్గొన్న వాళ్లు ఎమ్మార్ వో సీసీ మురళి మండల సర్వేయర్ తర్వాత వచ్చి ఏఎస్ఓ ప్లస్ సిడిపిఓ సూపర్వైజర్ గా నేను తర్వాత వచ్చేసి మిగతా

ఇతర ఆఫీసర్స్ అందరు కూడా పాల్గొన్నారు .

# వేసవికాలంలో రోజూ మజ్జిగను తాగితే ఎన్నో ప్రయోజనాలు..

వేసవికాలంలో చాలా మంది ఇళ్లలో మజ్జిగకు ప్రత్యేక స్థానం ఉంటుంది. శరీరానికి చల్లదనం ఇవ్వడమే కాకుండా జీర్ణక్రియకు మేలు చేస్తుందని వైద్యులు చెప్పే ఈ సంప్రదాయ పానీయం ఇప్పుడు ఆరోగ్యపరంగానూ మరింత ప్రాధాన్యం పొందుతోంది. రోజూ రెండు వారాల పాటు మజ్జిగ తాగితే శరీరంలో కొన్ని సానుకూల మార్పులు కనిపించే అవకాశం ఉందని తాజా పరిశీలనలు సూచిస్తున్నాయి. మజ్జిగలో ఉండే ఫెర్మెంటెడ్ యోగర్ట్ బ్యాక్టీరియా జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి పొట్టలో మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా సహాయపడతాయి. రెండు వారాల పాటు మజ్జిగ తాగే అలవాటు వల్ల పొట్ట తేలికగా అనిపించడం, గ్యాస్ లేదా బ్లోటింగ్ సమస్యలు తగ్గడం వంటి మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ వ్యవస్థకు, వేసవి తాపం తగ్గేందుకు..మజ్జిగలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీరానికి తగిన హైడ్రేషన్ అందుతుంది. ఇందులో సహజంగా ఉండే పొటాషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్స్ శరీర ద్రవ సమతుల్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో అలసట తగ్గి శరీరం తాజాగా అనిపించడానికి ఇది ఎంతో దోహదపడుతుంది. అలాగే ఫెర్మెంటెడ్ డైరీ ఉత్పత్తులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గట్ మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా) మెరుగుపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. దీని వల్ల మలబద్ధకం తగ్గడం, జీర్ణక్రియ సక్రమంగా సాగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయి. అయితే ఈ మార్పులు ఒక్కసారిగా కాకుండా క్రమంగా కనిపిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా మజ్జిగకు సహజమైన చల్లదన లక్షణం ఉండటం వల్ల శరీరంలోని అంతర్గత వేడిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. భోజనం తర్వాత కడుపులో మంట, అసౌకర్యం తగ్గి శరీరం ప్రశాంతంగా అనిపించే అవకాశం ఉంటుంది. వేసవిలో ఇది మరింత ఉపశమనాన్ని ఇస్తుంది. బరువు తగ్గేందుకు అవకాశం..అలాగే భోజనం తర్వాత లేదా మధ్యలో మజ్జిగ తాగడం వల్ల ఎక్కువసేపు తృప్తిగా అనిపిస్తుంది. తక్కువ కేలరీలతో ఉండే ఈ పానీయం అనవసరంగా ఎక్కువ తినే అలవాటును తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో స్నాక్స్ తినాలనే కోరిక కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుంది. అయితే ప్రతి ఒక్కరి శరీరం ఒకేలా స్పందించదు. పాలలో ఉండే లాక్టోస్‌కు సున్నితంగా స్పందించే కొందరికి మజ్జిగ కూడా కొంత అసౌకర్యం కలిగిస్తుంది. అయితే ఫెర్మెంటేషన్ ప్రక్రియలో లాక్టోస్ కొంతవరకు తగ్గిపోవడం వల్ల సాధారణ పాలతో పోలిస్తే మజ్జిగను చాలా మంది సులభంగా జీర్ణం చేసుకోగలరని నిపుణులు చెబుతున్నారు. రోజూ మజ్జిగ తాగే అలవాటు ఒక్కసారిగా పెద్ద మార్పులు తీసుకురాకపోయినా, శరీరం తేలికగా ఉండటం, జీర్ణక్రియ మెరుగుపడటం, హైడ్రేషన్ పెరగడం వంటి ఉపయోగకరమైన మార్పులను సూచిస్తున్నారు.



# తొలి పాఠశాల !

(15 మే 'అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం' సందర్భంగా)

శాస్త్ర సాంకేతికమకల్లో..
భూమి కుగ్రామంగా మారింది
అరచేతిలో స్మార్ట్ వైకుంఠం వెలసింది
దూరాలను అర్థాలు మారిపోయాయి
సరిహద్దులు గీతలుగా మిగిలిపోయాయి
ఉమ్మడి కుటుంబాలు అంతరిస్తున్నాయి
చిట్టి కుటుంబాలు బోసి పోతున్నాయి
చిన్న కుటుంబాలు చింతలేనివంటున్నారు
న్యూక్లియర్ కుటుంబాలు మెలుస్తున్నాయి !

అమ్మమ్మ, నానమ్మ, తాతలు...
నిన్నటి ముచ్చట్లు అయ్యాయి
పెదనాన్న, పెద్దమ్మ, పిన్ని, బాబాయిలు..
బహు దూరపు బంధువులయ్యారు
పిల్లలు నెట్టింట్లో ఒంటరి ఐపోయ్యారు
ఇల్లంటే ఇటుకలు, కాంక్రీట్ గోడలు కావు
ప్రేమానురాగాలతో కట్టిన హరివిల్లు
సమైక్య రక్త సంబంధాల కోవెలలు
సకుటుంబ సపరివార పొదరిల్లు !

కుటుంబం ప్రమేయం లేని..
విజయం సదా అసంపూర్ణమే
మన ఆశ, శ్వాస, ఉనికి, ఊపిరులకు..
పరమానంద కుటుంబాలే ఊతాలు
మానవీయ విలువల పతనాలు
కుటుంబమే లేని జీవితం అనాథాశ్రమమే
కుటుంబ భావనలు నిర్లక్ష్యం చేస్తే..
నువ్వు నిల్చున్న కొమ్మను నువ్వు నరుక్కున్నట్లే
మన బొందను మనం తవ్వుకున్నట్లే !

అమ్మనాన్న, పిల్లల నడుమ..
వాణిజ్య సంబంధాలు పుట్టుకొస్తున్నాయి
ప్రేమ ఆప్యాయతల సన్నగిల్లిన ఇండ్లు..
సువాసన లేని పువ్వులే కదా
కష్టస్వాల్లో తట్టుకునే షాక్ అబ్జర్వర్స్
పిల్లల తొలి పాఠశాల మాత్రమే కాదు
లోకజ్ఞానాన్ని బోధించే విశ్వవిద్యాలయం
కష్టసుఖాల్ని పరిచయం చేసే వేదిక కూడా
ఆనందాలు నిండిన సంతోష కుటుంబాలే !

దేవుడిచ్చిన అపూర్వ వరం ఫ్యామిలీ

మధుపాళీ

# వేములవాడ ఆలయ హుండీ లెక్కింపు





**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 44 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని గురువారం భీమేశ్వరన్ లో ఆలయ అధికారులు లెక్కింపు చేశారు రూ.2,00,17,810/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా, మిశ్రమ బంగారం -- 175 గ్రాములు,మిశ్రమ వెండి -- 12 కిలోల 200 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు.ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి కరీంనగర్ ఎండోమెంట్ ఆఫీసర్ రాజమౌళి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వహణాధి అధికారి సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే & తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎన్జీవో ఉమెన్ వింగ్ కమిటీ సభ్యులు





**జగయ్యపేట్ట నియోజకవర్గం మే 15**
జగ్గయ్యపేట నియోజక వర్గంలో కొత్తగా ఏర్పడిన ఎన్జీవో ఉమెన్ వింగ్ కమిటీ సభ్యులు ఈరోజు జగ్గయ్యపేటలోని ఎమ్మెల్యేశ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హృదయ పూర్వకంగా అభినందించారు. ఎన్జీవోలకు మరియు మహిళలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేలా కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతి, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు.అదేవిధంగా ఏపీ ఎన్జీవో బిల్డింగ్‌కు మరమ్మత్తులు మరియు మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని కోరారు. బిల్డింగ్‌లో తలుపులు, కిటికీలు, బోరు మరియు ఇతర మౌలిక వసతుల లోపం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటి అభివృద్ధికి సుమారు రూ.15 లక్షలు అవసరమవుతాయని వివరించారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.బిఈ సందర్భంగా నియోజకవర్గ ఉమెన్ వింగ్ కన్వీనర్‌గా ఎన్నికైన బి. ఉషారాణి ని, కమిటీ కార్యదర్శి సభ్యురాలిగా ఎన్నికైన కాకాని శ్రీదేవి ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్జీవోస్ అధ్యక్షులు ఆరేపల్లి కుమార్, బొమ్మినేని వెంకట్రావు,రాటకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక రీ సర్వే కొరకు తహశీల్దార్ గారి ఆకస్మిక తనిఖీ



**శెట్టూరు మండలం మే 14.**పద్మశ్రీ మందకృష్ణ మాదిగలి గారినాయ కత్వంలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం డివిజన్ శెట్టూరు మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామంలో ఉన్నటువంటి స్మశాన వాటికను ఇదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులాల వారు ఆక్రమించుకోవడం జరిగింది . ఈ విషయాన్ని ఎమ్మార్పీఎస్ కమిటీ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన లిఅనంతపురం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగలి ఈ విషయాన్ని నియోజకవర్గ నాయకులు అందరికీ పలు సూచనలు చేసి ఆక్రమించుకున్న వారు ఎంతటి వారైనా సహించేది లేదు అని దీనిపైన పలుమార్లు శెట్టూరు మండల తహశీల్దార్ కి అలాగే కళ్యాణదుర్గం ఆర్డీవో సార్ దగ్గరికి వెళ్లి అర్జీ రూపంలో వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ విషయమై నేటి దినం మండల తహశీల్దార్ చిన్నంపల్లి గ్రామంలోని స్మశాన వాటికను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అలాగే ఆక్రమించుకున్న వారిని అక్కడికి పిలిచి త్వరలోనే ఇక్కడ సర్వే చేస్తాం ఎవరు కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సర్వేకు పూర్తిగా సహకరించాలని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ , వీఆర్వో, విలేజ్ సర్వేయర్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ, గురు ప్రసాద్ మాదిగ, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం కొరకు పలుమార్లు సహకరించిన ఎం ఎస్ వి కన్వీనర్ మందలపల్లి రాయడు మాదిగ , ఎం ఎస్ పి అధికార ప్రతినిధి అనంపల్లి రామన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ వెంకటేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఒంటిమిది గోవిందప్ప మాదిగ , శెట్టూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. రీ సర్వే కొరకు ఒక తేదీని ప్రకటిస్తామని ఎమ్మార్వో చెప్పడం జరిగింది ఆ రోజున కమిటీ సభ్యులు అందరూ కూడా హాజరుకావాలని మనవిలిలి

# గృహమే కదా స్వర్గసీమ

**(15 మే "అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం" సందర్భంగా)**

శాస్త్రసాంకేతిక విప్లవం ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చి వేసింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. మరమనుషులు పుట్టుకొచ్చారు. విశాల భావనలు కురుచనైపోయాయి. ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోయి, చిట్టి న్యూక్లియర్ కుటుంబాలు మొలుచుకొస్తున్నాయి. అమ్మమ్మ, నాన్నమ్మ, తాతలు, పెద్ద నాన్న, పెద్దమ్మ, పిన్ని, బాబాయ్‌ల బంధాలు బలహీనపడుతున్నాయి. 'వన్ ఆర్ నన్' సూత్రాన్ని కుటుంబ నియంత్రణ యంత్రాంగం నేర్పింది. కుటుంబం చిన్నదై, మనసులు కురుచనైపోయాయి. నేటితరం నెట్టింట్లో ఒంటరి సంసారాలు చేస్తున్నది. ఒక్కగానొక్క సంతానమని అతి ముద్దు చేసి గారాబం చేస్తూ, ఒంటరి పక్షుల వలె పంజరంలో పెట్టి పెంచుతున్నాం. ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధాలు, త్యాగాలు, కలివిడిమేలు భావనలు, పరస్పర సహకార భావనలు, దయ కరుణలు బిక్కరిపోయా చూస్తున్నాయి. కుటుంబ విలువలు తగ్గి అరాచక పోకడలు పెరుగుతున్నాయి. జీవనశైలిలో అనూహ్య మార్పులు వస్తున్నాయి. అమ్మనాన్నలు, పిల్లల మధ్య కూడా వాణిజ్య బంధాలు పుట్టుకొస్తున్నాయి. జీవన గమనం వేగం పుంజుకుంది. తెలియని దానిని పొందడానికి ప్రయాసలు పెరుగుతున్నాయి. విలువలకు తూట్లు పొడుస్తూ కొత్త పోకడలు మొలుస్తున్నాయి. కుటుంబ భావనలు తరిగిపోయి అశాంతి జనిస్తున్నది.

కుటుంబమే ప్రథమ పాఠశాల:
కుటుంబమే ప్రథమ పాఠశాల, అమ్మనాన్నలే తొలి గురువులుగా లేత వయస్సు నుంచే వ్యక్తిత్వ వికాస పాఠాలు నేర్పాలి. జాతి నిర్మాణంలో కుటుంబ విలువలే పునాదులు. సామాజిక, ఆర్థిక ప్రగతిలో కుటుంబ సభ్యుల భూమిక ప్రధానమైంది. కష్టనష్టాలను అధిగమించే 'షాక్ అబ్జార్బర్'లుగా కుటుంబాలు నిలవాలి. సంపదలతో మాత్రమే సంతోషాలు రావని, త్యాగాలతో కూడిన ప్రేమానురాగాలతో అసలైన ఆనందాల నిధులని తెలుసుకోవాలి. మానవాళి మనుగడకు కుటుంబమే ప్రధాన యూనిట్. పౌర సమాజానికి కేంద్ర బిందువు కుటుంబం మాత్రమే. కుటుంబ భావనలకు భారత్ ప్రధాన కేంద్రం అయ్యింది. భార్యాభర్తలు, తమ సంతానం, నాన్నమ్మ, తాతలతో కూడిన కుటుంబం ఓ అద్భుత విశ్వవిద్యాలయం. దైనందిన జీవితంలో కుటుంబం మాత్రమే సుఖదుఃఖాలను తట్టుకోవడం నేర్పుతుంది. కుటుంబ విలువలే జాతికి ఊపిరిగా నిలుస్తాయి. జాతి సంస్కృతి వారసత్వాలకు పునాదులు కుటుంబాలు అని తెలుసుకొని కుటుంబ వ్యవస్థలను గౌరవిద్దాం. గృహం అంటే గోడలు – గదులు కావని, ప్రేమలతో కట్టుకున్న గోడలతో కూడి అందమైన, ఆనందాల హరివిల్లు అని తెలుసుకోవాలి.

అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం:
పౌర సమాజ క్రమశిక్షణకు పూనాదులుగా నిలుస్తున్న కుటుంబాల ప్రాధాన్యాలను వివరించడానికి 1993లో ఐరాస నిర్ణయాన్ని ఆధారంగా సాలీనా ప్రతి ఏట 15 మే రోజున "అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ ఫ్యామిలీ డే" పాటించుట 1994 నుంచి ఆనవాయితీగా మారింది. కుటుంబ బంధాలు పటిష్టమైనపుడు విశ్వశాంతి నెలకొంటూ, సమాజాభివృద్ధి వేగం పుంజుకుంటుంది. పౌర సమాజానికి గుండెకాయ కుటుంబం మాత్రమే. కుటుంబంలోనే మానవీయ విలువలు ప్రారంభం అవుతాయి. సమస్యలకు పరిష్కార వేదికలుగా కుటుంబాలు నిలుస్తున్నాయి. సఖ్యత కొరవడిన కుటుంబాల ప్రభావం పౌర సమాజ సంక్షేమంపై నేరుగా పడుతుంది. పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగాలు కుటుంబ శాంతిని హరించి వేస్తాయి.

కుటుంబం – సుస్థిరాభివృద్ధికి పునాది:
కుటుంబ సమస్యలకు సామాజిక, ఆర్థిక, సాంకేతికత, పట్టణీకరణ, వలసలు, వాతావరణ మార్పుల ప్రభావాలు పడుతున్నాయి. అంతర్జాత కుటుంబ దినోత్సవం–2026 ఇతివృత్తంగా "కుటుంబాలు, అసమానతలు, బాలల శ్రేయస్సు" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ప్రేమ, పరస్పర గౌరవం, వివేకం, పరస్పర సహకారం లాంటివి కుటుంబాలను ఏకం చేస్తున్నాయి. దాదాపు 80 శాతం కుటుంబాలు వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల్లో ఉంటున్నాయి. కుటుంబాలతో వ్యవసాయానికి ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. సుస్థిర సాగు పద్ధతులు పాటించిన కుటుంబాలు పర్యావరణ పరిరక్షకులుగా నిలుస్తారు. కుటుంబ ఆహార భద్రత, గ్రామీణ ఉపాధులు, కార్బన్ ఉద్గారాలు, ప్రతికూల వాతావరణ మార్పులు, పేదరికం లాంటి అంశాలు కుటుంబ శ్రేయస్సుకు పునాదులుగా నిలుస్తాయి. అల్ప ఆదాయ దేశాల ప్రజల జీవనోపాధులు సహజ ప్రకృతి వనరులపై మాత్రమే ఆధారపడటంతో రేపటి తరం శ్రేయస్సు గాల్లో దీపంగా మారుతోంది. నిన్నటి తరం చేయలేని పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో కనీసం నేటితరం కుటుంబాలు నడుం బిగించాలి.

కుటుంబ సమస్యలే దేశ సమస్యలు:
కుటుంబ సమస్యలను పరిష్కరిస్తే ప్రపంచ సమస్యలను పరిష్కరించినట్లే అని తెలుసుకోవాలి. కుటుంబాలను ఆనంద కోవెలలుగా మార్చాలి. నిస్వార్థ ప్రేమలకు చిరునామాలు కుటుంబాలు. మనల్ని వరించిన అపూర్వ వరం కుటుంబ సహజ మాత్రమే. ఆరోగ్యం, సంపద, పనిలో సమతుల నిబద్ధత, మహిళా హక్కులపై దృష్టి సారించాలి. కుటుంబాన్ని పౌర సమాజ భవనానికి పటిష్ట సౌధం కావాలి. మూడు, నాలుగు తరాల ప్రేమానురాగాల సమ్మేళనమే ఓ ఆదర్శ కుటుంబం. మనకు పుట్టుకతోనే దేవుడు ఇచ్చిన వరం ఓ అపురూప కుటుంబమే. కుటుంబ వాతావరణమే పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంధనం. పేదరిక నిర్మూలన, వాతావరణ మార్పుల కట్టడి, లింగ సమానత్వాలు కుటుంబం నుంచే ప్రారంభం కావాలి. శాంతి, సౌభాగ్యాలకు నెలవులు కుటుంబాలు కావాలి. కుటుంబ సహకారం లేకుండా ఏ విజయం కూడా పరిపూర్ణం కాదు. ప్రేమలు వికసించడం, మధురకర జ్ఞాపకాల నిధులు సాధించడం, నిత్యం నవ్వుల పువ్వులు పూయించడం కుటుంబ కోవెలకు మాత్రమే సుసాధ్యం. పౌర సమాజ వృక్షానికి వివిధ దిశల్లో విస్తరించిన కొమ్మలు, శాఖలే కుటుంబాలని తెలుసుకోవాలి. మన ఆశ, శ్వాస, ఉనికి, ఊపిరి కుటుంబమే. మన జీవిత ప్రారంభం, అంతం ఆనందాల దేవాలయం కుటుంబమే అని తెలుసుకొని కుటుంబ పునాదులను పటిష్ట పరుచుకుందాం, బాధ్యత కలిగిన రేపటి తరాన్ని బహూకరిద్దాం. ప్రతి గడపకు పసుపు పారాణి, మామిడి తోరణాలు మంగళకరం అయినట్లు, ప్రేమల పునాదుల మీద నిర్మితమైన ఆదర్శ కుటుంబాలు "గృహమే కదా స్వర్గ సీమ" అయితే, "దేశమే సౌభాగ్యాల కోవెల"గా మారుతుంది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఇంధన రంగంలో స్వయం సమృద్ధికి భారత తొలి అడుగు : కోల్ గ్యాసిఫికేషన్ పథకం

బొగ్గు నిల్వలు అత్యధికంగా ఉన్న దేశాల జాబితాలో భారత్ ఒకటి. చైనా తర్వాత అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేస్తున్న భారతదేశంలో 70 శాతం విద్యుత్తు బొగ్గు ఆధారంగా జరుగుతోంది. బొగ్గు ఉత్పత్తిలో చైనా, భారత్ తర్వాత ఇండోనేషియా, ఆస్ట్రేలియా, రష్యా, యూఎస్ దేశాలు ఉన్నాయి. బొగ్గు నిల్వల్లో అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, భారత్ దేశాలు అగ్రభాగాన ఉన్నాయి. శిలాజ ఇంధనాల్లో అతి ముఖ్యమైన బొగ్గు వినియోగంతో పర్యావరణ కాలుష్యం పెరగడం చూస్తున్నాం. దీనికి సమాధానంగా సంప్రదాయేతర తరగని శక్తి వనరుల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తున్నాం. బొగ్గును పర్యావరణ హిత స్వచ్ఛమైన శక్తి వనరుగా మార్చడానికి సమర్థవంతమైన సరికొత్త ప్రక్రియ ద్వారా "బొగ్గు వాయువు" లేదా "సింథెటిక్ గ్యాస్" లేదా "సింగాస్"గా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం నడుం బిగించి తాజాగా ? 37,500 కోట్లను కేటాయించింది. బొగ్గును సింగాస్‌గా మార్చే ప్రక్రియను కోల్ గ్యాసిఫికేషన్ లేదా బొగ్గు గ్యాసిఫికేషన్ అని పిలుస్తాం. ఈ విప్లవాత్మకమైన "సర్ఫేస్ కోల్/లిగ్నైట్ గ్యాలిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహక పథకం" కోసం అధిక కేటాయింపులు చేయడం శుభపరిణామం.

పొదుపు మన జీవనశైలిలో భాగం కావాలి :
ఇటీవల మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ యుద్ధ విపత్తుల వల్ల దేశం నేడు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని, పౌర సమాజం పొదుపును పాటించాలని కోరారు. బంగారం కొనడాన్ని తగ్గించడం, పెట్రోల్/డిజిల్ వాడకాన్ని తగ్గించడం, ఎలక్ట్రిక్ వాహనాలను వాడడం, వర్క్ ఫ్రమ్ హోమ్/ఆన్‌లైన్ మీటింగ్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, విదేశీ పర్యటనలు తగ్గించడం, వంట నూనెల వినియోగం తగ్గించడం, రసాయన ఎరువుల వాడకాన్ని పరిమితం చేయడం, సోలార్ పవర్ వినియోగాన్ని పెంచడం, స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వడం, మధ్య తరగతి ప్రజలు ఆడంబరాలను కట్టడి చేయడం లాంటివి తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ చర్యల వల్ల విదేశీ మారక ద్రవ్య వినియోగం తగ్గి దేశ ఆర్థిక పరిస్థితులు కుదుటపడతాయని చెప్పడం చూసాం. దేశం కోసం, కుటుంబ ఆర్థిక ఆరోగ్యం కోసం ఈ పొదుపు చర్యలు పాటించడం ఉత్తమమని తెలిపారు. ఇదే క్రమంలో బంగారం, వెండిపై దిగుమతి సుంకం 15 శాతానికి పెంచడం తాజా వార్తగా వింటున్నాం. దీనికి కొనసాగింపుగా విదేశాల నుంచి ఇంధన దిగుమతులను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా సింథటిక్ గ్యాస్ లేదా సింగాస్ ఉత్పత్తి పెంచడానికి ఓ బయహత్తర పథకం కూడా ప్రారంభించారు.

సింగాస్ తయారీ:
బొగ్గును నేరుగా మండించకుండా, 1,000 – 1,400 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద అధిక పీడనం ప్రయోగించి ఆక్సీజన్, నీటి ఆవిరితో "ఉష్ణరసాయన" లేదా "థర్మోకెమికల్" చర్య ద్వారా పర్యావరహిత కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్ మిశ్రమంగా మార్చడాన్ని "కోల్ గ్యాసిఫికేషన్" అని పిలుస్తాం. సాంప్రదాయ బొగ్గు వినియోగంతో పోల్చితే తక్కువ కాలుష్యం, అధిక సామర్థ్యం, దిగుమతి చేసుకుంటూ ఇలాంటి ఇంధనాల కోసం విదేశాలపై ఆధారపడడం తగ్గుతుందని విశ్లేషిస్తున్నారు. 2030 నాటికి 4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులతో సాలీనా 100 మిలియన్ టన్నుల గ్యాసిఫికేషన్ సాధించారని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ వల్ల విద్యుత్, ఎరువులు, మిథనాల్, డిజిల్, ప్లాస్టిక్స్, గ్యాసోలిన్, ద్రావణాలు, కృత్రిమ ఇంధనాల లాంటి ఇతర ఉత్పత్తులకు అవసరమైన స్వచ్ఛ సింగాస్ ఇంధనం లభిస్తుంది. కోల్ గ్యాసిఫికేషన్ ప్రక్రియలో బొగ్గును మండించకుండా దానిని హైడ్రోజన్, కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నీటి ఆవిరి వంటి వాయువుల మిశ్రమంగా విడగొడుతుంది. దీనినే మనం సింగాస్ అని పిలుస్తున్నాం. బొగ్గును మెత్తటి పొడిగా మార్చి అధిక ఉష్ణోగ్రత పీడనాల వద్ద రియాక్టర్‌లో జరిపే చర్య ద్వారా సింగాస్ లభిస్తుందని అర్థం చేసుకోవాలి.

పర్యావరణహిత సింగాస్‌ను ఉపయోగించి సంశ్లేషిత సహజ వాయువు (ఎస్ఎన్‌జి)తో పాటు మిథనాల్, స్వచ్ఛమైన హైడ్రోజన్ కూడా ఉత్పత్తి చేయవచ్చు. సింగాస్ ఉత్పత్తులను పెంచి ఇంధనాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కృషి జరుగుతోంది. సింగాస్ ఉత్పత్తిలో పలు సవాళ్లు ఉన్నప్పటికీ ప్రైవేట్ రంగంలో కూడా దీనిని ఉత్పత్తి చేయడానికి తొలి అడుగులు పడుతున్నట్లు భారత ప్రభుత్వ నిర్ణయాలు సూచిస్తున్నాయి. భారత్‌లో "భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్" లేదా "అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్" చేయడానికి తగిన సాంకేతికతను కూడా అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతోంది. నేడు భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇంధన రంగంలో భారత్ స్వయం సమృద్ధిని సాధించే దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టం అవుతోంది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# అంతరించిపోతున్న జీవజాతులను కాపాడుకోలేమా !

**(15 మే "జాతీయ అంతరించిపోతున్న జాతుల దినోత్సవం" సందర్భంగా)**


భూగ్రహ సహజత్వాన్ని కాపాడుకోవడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకోవడం అనే నినాదంతో ప్రతి ఏట మే మాసంలోకి 3వ శుక్రవారం, అనగా 15 మే 2026 రోజున ప్రపంచ దేశాలు "జాతీయ అంతరించిపోతున్న జాతుల దినోత్సవం (నేషనల్ ఎన్‌డేంజర్డ్ స్పీసీస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. యూఎస్ ఏర్పాటు చేసిన ఈ దినోత్సవం ద్వారా అంతరించిపోయే అంచున ఉన్న జీవ జాతులను విధిగా కాపాడుకోవడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేయాలని మానవాళికి బోధించడం జరుగుతుంది. వేగంగా జనాభా తగ్గడం వల్ల లేదా దాని కీలక ఆవాసాలు కోల్పోవడం వల్ల అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జాతులను అంతరించిపోతున్న జాతి అని అంటాం. దాదాపు 99 శాతం అంతరించిపోయే జాతులకు ప్రధాన కారణం మానవ ప్రమేయమే అని తెలుసుకోవాలి. ఈ జాబితాలో మొక్కలు లేదా జంతువులు ఉండడం గమనార్హం.

జాతులు అంతరించిపోవడానికి ప్రధాన కారణాలు:
ప్రస్తుతం భూమిపై దాదాపు 16,000లకు పైగా జీవ జాతులు అంతరించిపోయే "ఐయూసిఎన్ రెడ్ లిస్ట్ ఆఫ్ త్రిటెన్డ్ స్పీసీస్" జాబితాలో ఉన్నాయని తేల్చారు. వివిధ జీవజాతుల ఆవాసాలు విచ్ఛిన్నం కావడంతో పాటు మితిమీరిన వేట, అధికంగా చేపలు పట్టడం, గ్లోబల్ వార్మింగ్, ఆక్రమణ జాతులు, వ్యాధులు, కాలుష్యం, రసాయనాల ప్రభావం వంటి మానవ నిర్మిత ముప్పుల వల్ల జీవజాతులు అంతరించిపోవడానికి లేదా వాటి జనాభా తగ్గడానికి ప్రధాన కారణాలుగా గుర్తించారు. అంతరించిపోతున్న జీవజాతుల పరిరక్షణతో పాటు వాటి జనాభా పునరుద్ధరణకు మానవ అవగాహన కల్పించడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు ఈ మహా యజ్ఞంలో తమ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. ఈ జాతుల సహజ వారసత్వాన్ని పరిరక్షించడం,వాటి జనాభాను పునరుద్ధరించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం నిరంతరం కొనసాగాల్సిన అంశమని గమనించాలి.

భారత్‌లో అంతరించిపోయే అంచున ఉన్న జాతులు :
మనం నివసిస్తున్న ప్రాంతాల్లో అంతరించే ప్రమాదం ఉన్న జీవజాతులను గుర్తించి వాటి జనాభా పెరుగుదలకు నడుం బిగించడం లాంటి ఆదర్శ కార్యక్రమాలను చేపట్టాలి. భారత్‌లో దాదాపు 22 జాతుల జీవజాతులను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. వీటిలో బెంగాల్ టైగర్, కొమ్ము ఖడ్గమృగం, మంచు చిరుత, ఆసియా సింహం, రెడ్ పాండా, గ్రేట్ ఇండియన్ బస్టర్డ్, నీలగిరి తహర్, డుగోంగ్, ఆసియా ఏనుగు, గంగేటిక్ డాల్ఫిన్, వైల్డ్ బఫెలో, నికోబార్ మెగాపాడ్ పక్షి, స్వామ్స్ జింక, కలిగి కోడి, రెడ్ పాండా, అడవి పిల్లి లాంటి జీవజాతులు అంతరించిపోయే ప్రమాదపు అంచున నిలబడ్డాయి. వీటి పరిరక్షణకు భారత ప్రభుత్వం సాలీనా దాదాపు ? 90 కోట్ల నిధులను కేటాయించడం జరుగుతోంది. మనం మన ప్రాంతాలు, జిల్లాలో, రాష్ట్రాల్లో అంతరించిపోతున్న జాతులను గుర్తించి ప్రభుత్వంతో కలిసి కృషి చేయడం నిరంతరం జరగాలని కోరుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## నాగేశ్వరరావు మరణించిన విషయాన్ని తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు



**ఎన్టీఆర్ డిస్టిక్ మే 15**జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామానికి చెందిన చిత్తూలూరి నాగేశ్వరరావు మరణించిన విషయాన్ని తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితోపాటు అన్నవరం, బలుసుపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కేతే సైదయ్య, శీలం ప్రభాకర్ రావు, గ్రామ మాజీ సర్పంచ్ మీగడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చిగురుపాటి విజయసారథి, మురుకుంట్ల అశోక్, తదితరులు నివాళులర్పించారు

# కోహ్లీ అరుదైన రికార్డు

ఐపీఎల్ 2026 సీజన్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నాడు. బుధవారం రాయ్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుది జట్టులో చోటు దక్కించుకోవడంతో కోహ్లీ ఈ అరుదైన ఘనత సాధించాడు. ఇది విరాట్ కోహ్లీకి ఐపీఎల్ కెరీర్‌లో 279వ మ్యాచ్. దీనితో లీగ్ చరిత్రలోనే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. గతంలో ఈ రికార్డు మహేంద్ర సింగ్ ధోనీ, రోహిత్ శర్మ పేరు మీద ఉండేది. వీరిద్దరూ తలో 278 మ్యాచ్‌లతో కోహ్లీతో సమానంగా ఉండగా, తాజా మ్యాచ్‌తో విరాట్ అందరికంటే ముందు వరుసలో నిలిచాడు. ఐపీఎల్ అంటేనే రికార్డుల వేదిక, అలాంటిది ఈ మెగా టోర్నీలో మోస్ట్ క్యాప్డ్ ప్లేయర్‌గా నిలవడం సామాన్యం కాదు. ఎంఎస్ ధోనీ ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లో ఉన్నప్పటికీ ఈ సీజన్‌లో ఇంకా మైదానంలోకి దిగలేదు. మరోవైపు రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. వీరిద్దరినీ వెనక్కి నెట్టి విరాట్ కోహ్లీ ఈ సరికొత్త శిఖరాన్ని చేరుకున్నాడు. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ కోహ్లీ కెరీర్‌లో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. కేవలం ఒకే ఫ్రాంచైజీ తరపున ఇన్ని మ్యాచ్‌లు ఆడటం కోహ్లీ అంకితభావానికి నిదర్శనం అని క్రికెట్ విశ్లేషకులు కొనియాడుతున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ పరిస్థితిని బట్టి చూస్తే రెండో ఇన్నింగ్స్‌లో బౌన్స్ మారే అవకాశం ఉందని, అందుకే ప్రత్యర్థిని తక్కువ పరుగులకే కట్టడి చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు పాటిదార్ తెలిపాడు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆర్సీబీ 11 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో రెండో స్థానంలో ఉంది. గత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై ఉత్కంఠభరిత విజయం సాధించిన బెంగళూరు టీమ్, అదే జోరును కొనసాగించి ప్లేఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకోవాలని పట్టుదలతో ఉంది. జట్టులోని ఆటగాళ్లందరూ మంచి ఫామ్‌లో ఉండటం ఆర్సీబీకి ప్లస్ పాయింట్ అవుతోంది. మరోవైపు కోల్‌కతా నైట్ రైడర్స్



కెప్టెన్ అజింక్య రహానే కూడా తమకు బౌలింగ్ చేయడమే ఇష్టమని చెప్పాడు. కేకేఆర్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ, గత నాలుగు మ్యాచ్‌ల్లో వరుస విజయాలతో దూసుకుపోతోంది. సీజన్ ఆరంభంలో తడబడిన త్రీ-టైమ్ ఛాంపియన్స్, ఇప్పుడు సరైన టైమింగ్‌లో పుంజుకున్నారు. ప్రతి మ్యాచ్‌ను ఒక్కో అడుగుగా భావిస్తూ సింపుల్‌గా ప్లాన్ చేస్తున్నామని రహానే తెలిపాడు. ప్లేఆఫ్స్ రేసులో ఉండాలంటే కేకేఆర్‌కు ఈ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించిన ఈ మ్యాచ్‌లో గెలిచి తమ విజయ పరంపరను ఐదుకు పెంచాలని కోల్‌కతా చూస్తోంది.




## శార్దూల్ బంతికి బిత్తరపోయిన శ్రేయస్ అయ్యర్

ధర్మశాల స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ ధాటిగా ఇన్నింగ్స్ ప్రారంభించింది. 11 ఓవర్లు ముగిసేసరికి పంజాబ్ ఒక వికెట్ నష్టానికి 107 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉంది. ఈ దశలో ముంబై తాత్కాలిక కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా, 12వ ఓవర్ వేసే బాధ్యతను శార్దూల్ ఠాకూర్‌కు అప్పగించాడు. ఆ ఓవర్ రెండో బంతికే సెంచరీ దిశగా సాగుతున్న ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌ను అవుట్ చేసిన శార్దూల్, ముంబైకి బ్రేక్ ఇచ్చాడు. ప్రభ్‌సిమ్రాన్ అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఎదుర్కొన్న మొదటి బంతికే ఫోర్ కొట్టి శుభారంభం చేశాడు. అయితే ఆ మరుసటి బంతికే శార్దూల్ ఒక అద్భుతాన్ని సృష్టించాడు. గుడ్ లెంగ్త్‌లో పడిన బంతి అనూహ్యంగా స్వింగ్ అవుతూ ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది. ఆ బంతిని అంచనా వేయడంలో అయ్యర్ పూర్తిగా విఫలమయ్యాడు. బంతి వెళ్లిన వేగానికి, ఆ స్వింగ్‌కు అయ్యర్ నోరెళ్లబెట్టాడు. కనీసం బంతి ఎటు నుంచి వచ్చిందో కూడా అర్థం కాక అయోమయంలో ఉండిపోయాడు.అయ్యర్ వికెట్ తీసిన వెంటనే శార్దూల్ ఆనందానికి అవధులు లేవు. మైదానంలో పరుగెత్తుతూ తనదైన శైలిలో సంబరాలు చేసుకున్నాడు. ఒకే ఓవర్లో ఇద్దరు కీలక బ్యాటర్లను అవుట్ చేసి పంజాబ్‌ను కష్టాల్లోకి నెట్టాడు. ఈ వీడియో ఇప్పుడు క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. నెటిజన్లు దీనిని "సీజన్ ఉత్తమ బంతి"గా అభివర్ణిస్తున్నారు. కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో శార్దూల్ చేసిన ఈ ప్రయోగం ముంబై జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది.మంచి ఆరంభం లభించినా, శార్దూల్ వేసిన ఆ ఒక్క ఓవర్ పంజాబ్ స్కోరు వేగాన్ని తగ్గించింది. కెప్టెన్ అయ్యర్ తక్కువ పరుగులకే వెనుదిరగడం జట్టుపై ఒత్తిడి పెంచింది. బుమ్రా వ్యూహం పారడంతో ముంబై ఇండియన్స్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఈ అద్భుతమైన డెలివరీ ఐపీఎల్ చరిత్రలో ఒక ప్రత్యేకమైన వికెట్‌గా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు.

## 2026 ట్రై సిరీస్‌కు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ

**• టీమ్‌ఇండియాలోకి వైభవ్ సూర్యవంశీ ఎంపిక • కేప్టెన్‌గా తిలక్ వర్మ, వైస్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్**

రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి టీమ్‌ఇండియా పిలుపు అందింది. సెలక్టర్లు అతడిని భారత జాతీయ జట్టులోకి తీసుకున్నారు. ప్రస్తుతం క్రికెట్ లవర్స్ ఐపీఎల్ ఎంజాయ్ చేస్తున్న వేళ బీసీసీఐ మరో కీలక సిరీస్‌కు భారత్- ఏ జట్టును ప్రకటించింది. వచ్చే నెల శ్రీలంక, అఫ్ఘానిస్థాన్ జట్లతో జరగనున్న ట్రై సిరీస్‌కు 15 మందితో కూడిన జట్టును వెల్లడించింది. ఈ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రియాన్ పరాగ్ వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.







ఈ సిరీస్‌కు వైభవ్‌ను కూడా ఎంపిక చేశారు.వైభవ్‌తోపాటు పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ఆయుశ్ బదోనీ, విప్రజ్ నిగమ్, హర్ష్ దూబే, యశ్ ఠాకూర్, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, అర్షద్ ఖాన్ తొలిసారి టీమ్‌ఇండియా పిలుపు అందుకున్నారు. ఈ జట్టులో దాదాపు ప్రస్తుత ఐపీఎల్‌లో అదరగొడుతున్న ఆటగాళ్లకే సెలక్టర్లు ప్రాధాన్యం ఇచ్చారు. అలాగే ఈ సిరీస్‌తో వైభవ్‌ను ఎప్పుడెప్పుడు టీమ్‌ఇండియా జట్టులో చూద్దామా అనుకున్న ప్రేక్షకుల ఎదురుచూపులకు తెరపడినట్లు అయ్యింది! మరి మన కుర్రాళ్లు ఎంతవరకు ఆకట్టుకుంటారో చూడాలి.కాగా, భారత్- శ్రీలంక- అఫ్ఘానిస్థాన్ జట్లు తలపడనున్న ఈ సిరీస్‌ను వన్డే ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. శ్రీలంక వేదికగా జూన్ 09న సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో ఆతిథ్య శ్రీలంకతో భారత్ తలపడనుంది. ఒక్కో జట్టు ఈ సిరీస్‌లో నాలుగేసి మ్యాచ్‌లు ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు టైటిల్ ఫైట్‌లో పాల్గొంటాయి. జూన్ 21న ఫైనల్ మ్యాచ్ ఉండనుంది.




## పవర్‌ప్లేలో నయా రికార్డు సృష్టించిన రబాడ

ఐపీఎల్ 2026 సీజన్‌లో సౌతాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబడ తన ప్రతాపాన్ని కొనసాగిస్తున్నాడు. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రబడ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఈ మ్యాచ్‌లో తన కోటా 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కొత్త బంతితో రబడ వేసిన స్పెల్ ఈ సీజన్‌లోనే అత్యంత ప్రమాదకరమైనదిగా నిలిచింది. పవర్‌ప్లేలోనే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, స్మరణ్ రవిచంద్రన్ వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ పంపి హైదరాబాద్ టీమ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఈ అదిరిపోయే ప్రదర్శనతో రబడ ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్ పవర్‌ప్లే ఓవర్లలో రబడ ఇప్పటివరకు మొత్తం 16 వికెట్లు సాధించాడు. తద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ పవర్‌ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ జాన్సన్ (2013), ట్రెంట్ బౌల్ట్ (2020) రికార్డులను సమం చేశాడు. ప్రస్తుతం రబడ కంటే ముందు కేవలం మహమ్మద్ షమీ మాత్రమే ఉన్నాడు. షమీ 2023 సీజన్‌లో పవర్‌ప్లేలో 17 వికెట్లు పడగొట్టి టాప్‌లో ఉన్నాడు. రబడ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఈ రికార్డును బ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదనిపిస్తోంది.ప్రస్తుత 2026 సీజన్ పవర్‌ప్లే వికెట్ల చార్ట్‌లో కూడా రబడ అందరికంటే చాలా ముందున్నాడు. రబడ 16 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, భువనేశ్వర్ కుమార్ 12 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. జోఫ్రా ఆర్చర్, మహమ్మద్ సిరాజ్ చెరో 9 వికెట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నారు. రబడ ఎకానమీ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం తనదైన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్లు తీయడం వల్ల ప్రత్యర్థి టీమ్ రన్ రేట్‌ను కంట్రోల్ చేయడంలో రబడ సక్సెస్ అవుతున్నాడు.ఈ మ్యాచ్‌లో రబడ దెబ్బకు సన్‌రైజర్స్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. పవర్‌ప్లే ముగిసేసరికి హైదరాబాద్ స్కోరు కేవలం 34/4 మాత్రమే. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఇది రెండో అత్యల్ప పవర్‌ప్లే స్కోరు కావడం గమనార్హం. అలాగే పవర్‌ప్లేలోనే 4 వికెట్లు కోల్పోవడం హైదరాబాద్ టీమ్‌కు ఈ సీజన్‌లో ఇదే మొదటిసారి. అంతకుముందు గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీలతో రాణించి తమ జట్టుకు 168 పరుగుల గౌరవప్రదమైన స్కోరు అందించారు. ఆ తర్వాత టార్గెట్ ఛేజింగ్‌లో సన్‌రైజర్స్ సెటిల్ అవ్వకుండా రబడ ఆరంభం నుండే ఒత్తిడి పెంచాడు.ముందుగా అభిషేక్ శర్మను ఎక్స్‌ట్రా పేస్ ఇంకా బౌన్స్‌తో అవుట్ చేసిన రబడ, ఆ వెంటనే ఇషాన్ కిషన్‌ను తన ట్రాప్‌లో పడేసాడు. తన స్పెల్ మధ్యలో స్మరణ్ రవిచంద్రన్‌ను కూడా అవుట్ చేసి హైదరాబాద్ అగ్రెసివ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేసాడు. ఈ సీజన్ అంతటా రబడ తన రా పేస్, అక్యురేట్ లెంగ్త్స్ తో బ్యాటర్లను భయపెడుతున్నాడు. పిచ్ ఎలాంటిదైనా సరే తన బౌలింగ్‌తో వికెట్లు రాబట్టడం రబడకు వెన్నతో పెట్టిన విద్య. గుజరాత్ టైటాన్స్ దగ్గర ఐపీఎల్‌లోనే అత్యంత పవర్‌ఫుల్ పేస్ అటాక్ ఎందుకు ఉందో రబడ మరోసారి నిరూపించాడు.

## విమర్శకుల నోర్లు మూయించిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్




ఈ ఐపీఎల్ సీజన్ మధ్యలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ సుమారు 10 కిలోల బరువు పెరిగాడని, దాని వల్ల ఆయన క్రీజులో చురుగ్గా కదలలేకపోతున్నారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. గత మూడు ఇన్నింగ్స్‌ల్లో విఫలం కావడంతో ఈ విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. అయితే ముంబై ఇండియన్స్‌తో జరిగిన పోరులో ఆయన తన అసాధారణ క్లాస్ ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. బరువు పెరిగారన్న వారికి తన పరుగుల వేగంతోనే గట్టి జవాబు ఇచ్చాడు.ధర్మశాల స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 32 బంతుల్లోనే 57 పరుగులు సాధించి ముంబై బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 10 బౌండరీలు (6 ఫోర్లు, 4 సిక్సర్లు) బాదాడు. 178.12 స్ట్రైక్ రేటుతో సాగిన ఈ మెరుపు ఇన్నింగ్స్ ప్రస్తుత సీజన్‌లో ఆయనకు ఐదవ అర్ధ సెంచరీ కావడం విశేషం. స్టాండ్స్‌లో కూర్చున్న పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా, ప్రభ్‌సిమ్రాన్ షాట్లకు ముగ్ధురాలై నిలబడి చప్పట్లతో అభినందించాడు.ప్రభ్‌సిమ్రాన్ ఈ భారీ ఇన్నింగ్స్ ఆడటంలో అదృష్టం కూడా కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో ఆయనకు రెండుసార్లు లైఫ్ లభించింది. వ్యక్తిగత స్కోరు 5 పరుగుల వద్ద ఉన్నప్పుడు నమన్ ధీర్ క్యాచ్ జారవిడచగా, 28 పరుగుల వద్ద కార్బిన్ బాష్ మరో క్యాచ్ వదిలేశాడు. ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకున్న ప్రభ్‌సిమ్రాన్, పంజాబ్ జట్టుకు బలమైన పునాది వేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 12 మ్యాచ్‌లలో 43.90 సగటుతో 439 పరుగులు సాధించాడు. ముఖ్యంగా 170.15 స్ట్రైక్ రేటుతో పరుగులు రాబడుతూ జట్టుకు మెరుపు ఆరంభాలను అందిస్తున్నాడు.కీలక సమయంలో ప్రభ్‌సిమ్రాన్ ఫామ్‌లోకి రావడం పంజాబ్ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. విమర్శలను పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతే విజయం వరిస్తుందని ఆయన నిరూపించాడు.




## సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్ చేరాలంటే ..

ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చిత్తు చిత్తుగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. 82 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. ఫలితంగా ఎస్ఆర్‌హెచ్ నెట్‌రన్‌రేటు (ం0.331) దారుణంగా పడిపోయింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో ప్రస్తుతానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ స్థానం మారకున్నా కూడా ప్లేఆఫ్స్ అవకాశాలు మాత్రం కొద్దిగా కష్టంగా మారాయి. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలవాల్సిన పరిస్థితి ఉంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ 12 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ప్రస్తుతం 14 పాయింట్లతో పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. లీగ్ దశలో ఎస్ఆర్‌హెచ్ మరో రెండు మ్యాచ్‌లు మే 18న చెన్నైతో, మే22న ఆర్‌సీబీతో ఆడనుంది. అయితే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకోవాలంటే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మిగిలిన రెండు మ్యాచ్‌లు.. చెన్నై, ఆర్‌సీబీపై విజయం సాధించాల్సి ఉంటుంది. అప్పుడు సన్‌రైజర్స్ ఖాతాలో 18 పాయింట్లు ఉంటాయి. మెరుగైన రన్‌రేటు కలిగి ఉంటే ఇతర జట్ల సమీకరణాలు కలిసి వస్తే టాప్-2లో కూడా చోటు దక్కించుకోవచ్చు. ఇక మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో ఎస్ఆర్‌హెచ్ ఒక్క మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికి కూడా ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు ఉన్నాయి.




# కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

### చివరి నిముషంలో షోలు రద్దు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు.




షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్‌ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్




## మైసా కోసం ర ష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో

అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

------




## దర్శకుడిగా మారుతున్న హీరో రామ్...

23వ చిత్రంతో దర్శకుడిగా అదృష్టాన్ని పరీక్షించుకోనున్న వైనం ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారనున్నారు. 'దేవదాసు' చిత్రంతో హీరోగా రామ్ ప్రయాణం మొదలైంది. తనదైన నటన, చలాకీతనంతో, అదిరిపోయే డ్యాన్సులతో అభిమానులను సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాల పాటు కెమెరా ముందు మ్యాజిక్ చేసిన రామ్ ఇప్పుడు మెగా ఫోన్ పట్టుకోనున్నారు. రామ్ హీరోగా నటిస్తున్న తదుపరి చిత్రంలో అభిమానులకు అదిరిపోయే వార్త సిద్ధమైంది.హీరోగా తన 23వ చిత్రానికి రామ్ స్వయంగా దర్శకత్వం వహించనున్నాడు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన రేపు శుక్రవారం ఉదయం 10:08 గంటలకు అట్టహాసంగా వెలువడనుంది. తాను దర్శకుడిగా మారనున్నట్లు రామ్ రేపు అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది తన డ్రీమ్ ప్రాజెక్టు కావడంతో, ఆయనే దర్శకత్వం చేయాలనుకుంటున్నారు.
ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సామ్ పీఎస్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయ్యాక, తర్వాత రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అభిమానులు రేపు రామ్ అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.


## పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్

### ముంబైలో ఒకటి..భోపాల్‌లో మరో ఈవెంట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ఎ÷-లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ఎ÷-లాన్ చేస్తున్నట్లు




సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రెహమాన్‌తో పాటు పలువురు ప్రముఖ గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రైరై రారా' పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ లుక్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు పాన్ ఇండియా స్థాయిలో రెస్పాన్స్ రావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తుండగా, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'లో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక రష్మిక మందన్న కూడా వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో షాహిద్ కపూర్‌తో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తుండగా, తెలుగులో 'మైసా' చిత్రంలో కనిపించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో వరుస అవకాశాలు అందుకుంటూ ఆమె కెరీర్ దూసుకెళ్తోంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com